కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చొద్దు




వివరాలు 5లో..


# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ సోమవారం 14, సెప్టెంబర్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8







విఘ్నాలను తొలగించి, విజయాలను అందించే విగ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి వినాయక చవితి శుభాకాంక్షలు


# పేదఆర్యవైశ్యులకు అండగా ప్రభుత్వం

## సీఎం రేవంత్ రెడ్డి





బలగం టీవీ, హైదరాబాద్: పేద ఆర్యవైశ్య కుటుంబాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. సౌమ్యులు, మానవతావాదులుగా పేదల విశ్వాసానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఆర్యవైశ్యులు సమాజంలో గొప్ప పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన సముదాయ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్యవైశ్య ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహా యం అందిస్తుందని హామీ ఇచ్చారు. పేద ఆర్యవైశ్య కుటుంబాల పిల్లలకు ఈ ఆత్మగౌరవ భవనం సంపూర్ణంగా ఉపయోగపడేలా చూడాలని ప్రతినిధులకు సూచించారు. సాధారణ ఆర్యవైశ్య కుటుంబంలో పుట్టిన మహాత్మా గాంధీ భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదగడం గర్వకారణమని పేర్కొ న్నారు. ప్రపంచంలోని ఏ దేశానికి వెళ్లినా మహాత్మా గాంధీ విగ్ర హాలు కనిపిస్తాయని గుర్తుచేశారు. ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగాన్ని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక మంత్రిగా కొణిజేటి రోశయ్య అందించిన విశేషమైన సేవను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు సరుకులు అరువుగా ఇచ్చే విషయంలో మానవతతో వ్యవహరించే ఆర్యవైశ్యులు విశ్వాసానికి బ్రాండ్ అంబాసిడర్లని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ముందు చూపుతో వ్యవహరించడం, జాగ్రత్తగా ఉండటం ఆర్యవైశ్యుల డీఎన్ఏలోనే ఉందన్నారు. ఆర్యవైశ్యులంతా కలిసికట్టుగా, సమైక్యంగా ఒక్కతా టిపై నడిస్తేనే బలం చేకూరుతుందని, తద్వారా రాజకీయాల్లో తమ వాటాను తామే సాధించు కోగలరని ముఖ్యమంత్రి సూచించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇచ్చామని గుర్తుచేశారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి టీజీ వెంకటేష్, పలువురు శాసనసభ్యులు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


# కేటీఆర్ పీఏ, పీఆర్వోకు పోలీసుల నోటీసులు..

- పండుగ రోజే విచారణకు పిలుపు!



హైదరాబాద్, సెప్టెంబర్ 13: రేవంత్ సర్కార్ క క్షపూరిత ధోరణి పరాకాష్టకు చేరింది. సోమవారం వినాయక చవితి రోజున పోలీస్ విచారణకు హాజరు కావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ, పీఆర్వోకు సైఫాబాద్ పోలీ సులు నోటీసులు ఇవ్వడమే అందు కు నిదర్శనం. ఈ నెల 7న అసెంబ్లీ మూడో గేట్ వద్ద జరిగిన ఘటనలపై కేటీఆర్ పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్‌పై కేసు నమోదైంది. వారు హైకోర్టును ఆశ్రయించడంతో మధ్యంతర బెయిల్ మంజూరు చేసి విచారణకు సహకరించాలని సూచించింది. పనిదినాలను కాదని పండుగరోజే విచారణకు పిలువడం అనుమానాలకు తావిస్తున్నది. సోమవారం ఉదయం 10 గంటల కు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్ విచారణకు హాజరుకానున్నారు. రేవంత్ అధికా రం చేపట్టినప్పటి నుంచి ఇదే విపరీత ధోరణి అవలంబిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# భూభారతి ఫెయిల్..
# ధరణిపై ఫైర్..




- అసమర్ధతను ఒప్పుకోలేక ధరణిపై మరో కమిటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 13: పుండొకచోట ఉంటే మందొకచోట పెట్టిన చందంగా ఉన్నది కాంగ్రెస్ సర్కార్ తీరు. ప్రస్తుతం లక్షలాది మంది రైతులకు సమస్యాత్మకంగా మారిన భూభారతి బాగోతాలపై విచారణకు ఆదేశించకుండా, ఎప్పుడో బంగాళాఖాతంలో పడేశామని ప్రకటించుకున్న ధరణిపై కమిటీలు వేయాలని నిర్ణయించడంపై విస్మయం వ్యక్తమవుతున్నది. 'ధరణి' పోర్టల్ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా తీసుకొచ్చిన 'భూభారతి' అన్ని అంశాల్లోనూఅట్టర్‌ఫ్లాప్ అయింది. జనగామలో వెలుగుచూసిన చలాన్ కుంభకోణం మొదలుకొని, తాజాగా 22ఏ నిషేధిత భూముల వ్యవహారం వరకు 'భూభారతి' స్కామ్‌ల నిలయంగా మారింది. 'భూభారతి పోర్టల్

మిగతా 3లో..

# అసెంబ్లీనుంచి గెంటేశారు

- 22ఏపై బాధితులకు ఎలాంటి రిలీఫ్ రాలేదు
- పొంగులేటిది అబద్ధాల ప్రవాహం
- తప్పు చేసింది మంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వమే : హరీశ్ రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 13: బీఆర్ఎస్ అసెంబ్లీలో ఉంటే వారి అవినీతి బట్టబయలవుతుందని ఉద్దేశ్యపూర్వకంగా బయటకు పంపారని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్ టి హరీశ్‌రావు ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన అంశం 22 ఏ నిషేధిత భూముల విషయంపై అసెంబ్లీ సాక్షిగా స్పష్టత వస్తుందనుకున్నామన్నారు. కానీ.. ఆశించిన బాధితులకు ఎలాంటి రిలీఫ్ రాలేదని తెలిపారు. మంత్రి పొంగులేటి అబద్దాల ప్రవాహాన్ని పారించారని విమర్శించారు. 'మహిళా ఎమ్మెల్యేల చీరెలు లాగారు, క్షమాపణ చెప్పాలి, మైకు ఇవ్వండి మాట్లాడడానికి'అంటే మమ్మల్ని సస్పెండ్ చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అడిగిన ఏ ఒక్క ప్రశ్నకూ ప్రభుత్వం సమాధానం చెప్పలేదన్నారు. సమస్యల మీద స్పందిస్తే బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అన్నట్టు చిల్లరగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పొంగులేటి తప్పు జరిగిందని మొత్తానికి ఒప్పుకున్నరన్నారు. ప్రజలను బాధ పెట్టినందుకు, క్షమాపణ చెబుతావని ఆశించామన్నారు. తప్పు చేసింది నువ్వు, నీ కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. నో ఎల్ ఆర్ ఎస్ నో బీఆర్ఎస్ అన్నవు కదా..ప్రతిపక్షంలో ఒక మాట, అధికారంలోకి రాగానే ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తూ పేదల ఉసురు పోసుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. అసైన్ భూములు పట్టా భూములు తెలియకుండానే రిజిస్ట్రేషన్లు అయిపోతున్నాయని ఒప్పుకోని అందులో కూడా అర్ధ సత్యం చెప్పిండన్నారు. 9,200 డాక్యుమెంట్ల జరిగినట్లుగా సమాచారం ఉందని చెప్పారు. ఇవి భూ భారతిలో ఉన్న లొసుగులు కాదా? అని ప్రశ్నించారు. అగ్గిపెట్టె రావు అంటూ సీనియర్ శాసనసభ్యులకు మర్యాద లేకుండా మాట్లాడటం తగదని చెప్పారు. 'నీకు, నీ ముఖ్యమంత్రికి ఉద్యమం తెలవదు, పోరాటం తెలవదు' అని ఎద్దేవా చేశారు. నిషేధిత భూముల జాబితాను ఎప్పటి లోగా తొలగిస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజుగారి దేవతావస్త్రాల్ల వలే మీ అవినీతి నగ్నంగా

మిగతా 3లో..

# తెలంగాణ సర్కార్‌ది భూదోపిడీ



- ఏపీ సర్కార్‌దేమో నీళ్ల దోపిడీ
- 22ఏ కింద కోటి ఎకరాలు బ్లాక్ లిస్ట్‌లో
- పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టు కింద ఇప్పటికే 200 టీఎంసీలు దోచుకున్న చంద్రబాబు
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

వివరాలు 2లో..

# 22 ఏ మేం తెచ్చింది కాదు



- కొత్తగా భూముల్ని నిషేధిత జాబితాలో చేర్చలేదు
- బీఆర్ఎస్ హయాంలో ఆ క్లాజు దుర్వినియోగం
- అప్పుడు విస్మరించి.. ఇప్పుడు ప్రజల్ని రెచ్చగొడుతున్నారు
- దర్యాప్తు కోసం చారుసిన్హా చైర్మెన్‌గా 'సిట్' వేశాం
- '22ఏ'పై స్వల్పకాలిక చర్చలో మంత్రి పొంగులేట నివాసరెడ్డి

వివరాలు 5లో..

# అర్ధరాత్రి అన్నదాతల అరెస్ట్..



- తాగునీరు ఇవ్వకుండా వేధింపులు

పరిగి, సెప్టెంబర్ 13: ఇండస్ట్రియల్ పార్కుకు తమ భూముల విషయంలో అసెంబ్లీలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అబద్ధాలు చెప్పారని శనివారం మధ్యాహ్నం నుంచి ఆందోళనకు దిగిన పరిగి మండలం కాళ్లాపూర్ రైతులను అర్ధరాత్రి దాటాక పోలీసులు అరెస్టు చేశారు. భూములు తీసుకోబోమని హామీ ఇచ్చి మాట తప్పారంటూ ఎమ్మెల్యేపై ఆగ్రహంతో కాళ్లాపూర్ రైతులు నిరసనకు దిగారు. జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా రాత్రిపూట అక్కడే పడుకున్నారు. రాత్రి 1.30గంటల ప్రాంతంలో పరిగి, వికారాబాద్ డీఎస్పీలు శ్రీనివాస్, అంజయ్య నేతృత్వంలో పోలీసులు రైతులను అదుపులోకి తీసుకున్నారు. మహిళలు, వృద్ధులను కాళ్లాపూర్ గ్రామానికి తరలించారు. సర్పంచ్ పులిందర్, మాజీ సర్పంచ్ జంగయ్య, మరో 15 మంది రైతులను అరెస్టు చేసి వికారాబాద్ డీటీసీకి తరలించారు. అక్కడే ఒక హాల్‌లో ఉంచారు. ఉదయం వరకు కనీసం తాగునీరు కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ తర్వాత అల్పాహారం అనంతరం రైతులను కాళ్లాపూర్ తరలించే ప్రయత్నం చేయగా జాఫర్‌పల్లి గ్రామం దాటాక మిషన్ భగీరథ ప్లాంటు వద్ద బస్సులో నుంచి కిందికి దిగారు. ఎమ్మెల్యే వచ్చి భూములు తీసుకోబోమని హామీ ఇచ్చే

మిగతా 3లో..

# సారీ చెప్పలేదని బర్తరఫ్ చేస్తరా..



- బాధ కలిగించింది.. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు

వరంగల్, సెప్టెంబర్ 13 : సారీ చెప్పలేదని మంత్రి పదవి నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేశారని ఆమె భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పేర్కొన్నారు. 'పదవి ఉంటే ఉంటది పోతే పోతది.. సారీ చెప్పమన్నం. ఎంతకాలం బతికామన్నది కాదు.. ఎలా బతికామన్నదే మాకు ముఖ్యం, ప్రజల గుండెల్లో స్థానం ఉన్నంత వరకు పదవి నుంచి తొలగించే ధైర్యం ఎవరికీ లేదు' అని తేల్చిచెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదం, క్రమశిక్షణా కమిటీ నోటీసులు, ఢిల్లీలో అధిష్ఠానంతో చర్చలు, తదితర పరిణామాల నేపథ్యంలో సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించడంపై ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆదివారం వరంగల్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో వరంగల్ తూర్పు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి మాజీ మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ 'అమ్మా.. ఒక్కమాట చెప్పు.. నువ్వు ఏం చెప్పాల్సిన పనిలేదు. కాగితం

మిగతా 3లో..

# చర్చకు భయపడి పారిపోయిన సర్కార్




- మండలి సాక్షిగా కాంగ్రెస్ డొల్లతనం బట్టబయలు
- 20 అంశాలను చర్చకు ప్రతిపాదిస్తే పట్టించుకోలే
- ప్రత్యక్ష ప్రసారాల్లో కూడా వివక్ష చూపించారు
- హామీలు మరచి బిల్లుల ఆమోదానికే పరిమితం
- శాసనమండలిలో ప్రజాస్వామ్యం ఖూనీపై మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి ధ్వజం

వివరాలు 3లో..

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

# కొండా సురేఖకు అధిష్ఠానం పిలుపు..

## వెంటనే ఢిల్లీ రావాలని ఆదేశం

### క్యాబినెట్ హోదాలో పదవి?



హైదరాబాద్, సెప్టెంబర్ 13: కాంగ్రెస్ పార్టీలో కొండా సురేఖ వ్యవహారం ఆసక్తికరంగా మారింది. మంత్రివర్గం నుంచి బర్తరఫ్ అయిన ఆమెకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఢిల్లీకి రావాల్సిందిగా పిలుపు అందింది. మంత్రివర్గం నుంచి తొలగించిన తర్వాత జరిగిన శాసనసభ సమావేశాలకు ఆమె దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్థితులను గమనించిన హైకమాండ్ రంగంలోకి దిగి, శుక్రవారం ఆమెను రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండాలని కోరడం, మరుసటి రోజే ఢిల్లీకి రావాలని పిలువడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి రేపుతున్నది. శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, కొండా సురేఖతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవించాలని, అధిష్ఠానం అండగా ఉంటుందని ఆమెకు హామీ ఇచ్చినట్టు సమాచారం. ఈ సంభాషణ జరిగిన కొద్ది గంటల్లోనే ఢిల్లీ నుంచి పిలుపు రావడం గమనార్హం. అధిష్టానం కొండా సురేఖకు క్యాబినెట్ హోదా స్థాయిలో ఆర్టీసీ చైర్మన్ పదవిని అప్పగించే అవకాశాలున్నట్టు సమాచారం. అధిష్ఠానం పిలుపు మేరకు కొండా సురేఖ ఢిల్లీకి వెళ్లారు.

# మట్టి గణపతులను పూజిద్దాం...







- పర్యావరణన్ని పరిరక్షిద్దాం
- ఇల్లంతకుంట మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు యం. రాజు

### SVS భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

బలగం, టీవీ ఇల్లంతకుంట

మట్టి గణపతులను పూజించి పర్యావరణన్ని కాపాడాలని ఇల్లంతకుంట మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు యం. రాజు కోరారు. మండల కేంద్రం లోని ఎస్ వి ఎస్ భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో నలుమచు శ్రీనివాస్ పర్యావరణ పరిరక్షణ సందేశంతో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్,ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజు ముఖ్య అతిథి గా పాల్గొని మట్టి వినాయకులను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలకు బదులుగా పర్యావరణ హితమైన మట్టి వినాయకులను పూజించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ,, ప్యాక్స్ డైరెక్టర్ ఒగ్గు రమేష్ , నాయకులు అవారూ బాలయ్య , కొట్టే వెంకన్న , పురోహితులు రాజు సంతోష్ , గ్రామ ప్రజలు, స్కూల్ విద్యార్థులు, రాజు భారత్ గ్యాస్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక..

- అధ్యక్షుడిగా డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్..
- ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ తడుక సాయికుమార్.



బలగం, టీవీ సిరిసిల్ల : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ 2026--27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఐఎంఏ సర్వసభ్య సమావేశంలో నూతన బాధ్యుల ఎంపిక ప్రశాంత వాతావరణంలో పూర్తయింది. జిల్లా ఐఎంఏ అధ్యక్షుడిగా వేములవాడకు చెందిన జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సిరిసిల్ల సరయు ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ తడుక సాయికుమార్, కోశాధికారిగా శ్రీమహాలక్ష్మి ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ ఎ. జైల్ సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ పి.యాదగిరి, డాక్టర్ జి.అభినయ్, సహ కార్యదర్శులుగా డాక్టర్ వెంకట్, డాక్టర్ మోహనకృష్ణ, డాక్టర్ చందన ఎన్నికయ్యారు. ఐఎంఏ మాజీ అధ్యక్షురాలు డాక్టర్ శోభారాణి సమక్షంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించగా, వేములవాడకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోహర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా సామాన్య ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఉచిత వైద్య శిబిరాలు, వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న వైద్యుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి ఐఎంఏ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య రంగానికి సహకరిస్తూ జిల్లాలో అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గానికి జిల్లాలోని పలువురు సీనియర్ వైద్యులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, ప్రముఖులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మికునికి 25వేల ఆర్థిక సాయం



### వార్పిన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు

బలగం, టీవీ సిరిసిల్ల :

గత నెల రోజుల క్రితం దూడం రాజు అనే వార్పిన్ కార్మికుడు బైక్ వెళ్తుండగా ప్రమాదానికి గురై మెడ నరాలు పూర్తిగా దెబ్బ తినడం జరిగింది. కాళ్లు చేతులు స్పర్శ కోల్పోవడం జరిగింది హైదరాబాదులో చికిత్స కోసం లక్షలాది రూపాయలు ఖర్చు జరిగింది ఇంకా ఆరు మాసాల వరకు వైద్యం కొనసాగించాలని డాక్టర్లు చెప్పడం జరిగింది ఇప్పటికే అప్పులు చేసి వైద్యం చేయించారు ఇంకా ఆరు మాసాలు వైద్యం ఖర్చులకు లేక రాజు కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు ఆపదలో ఉన్నతోటి కార్మికుడికి ఆదుకోవాలని వార్పిన్ కార్మికులందరూ కలిసి 25వేల రూపాయలు జమచేసి వైద్య ఖర్చులకోసం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిమల సత్యం కార్యదర్శి ము శం రమేష్. పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు మోరా రవి. వార్పిన్ కమిటీ సభ్యులు. ప్రవీణ్. గాజుల రాజు. సదానందం శ్రీనివాస్. బల్ల రామచంద్రం. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో ముగ్గురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మృతి

## • జలమండలిలో పని ఒత్తిడి తగ్గించాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలి: ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ

హైదరాబాద్, సెప్టెంబర్ 13: హైదరాబాద్ జల మండలిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితులపై తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆందోళన వ్యక్తం చేసింది. కేవలం 24 గంటల వ్యవధిలో ముగ్గురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మృతి చెందడం తీవ్ర విషాదకరమని పేర్కొంది. ఉద్యోగులపై పెరుగుతున్న పని ఒత్తిడి, సిబ్బంది కొరత, ఉద్యోగ భద్రత లేకపోవడం, జీతాల చెల్లింపుల్లో జాప్యం వంటి సమస్యలపై ప్రభుత్వం, జలమండలి యాజమాన్యం తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేసింది. నేరేడ్‌మెట్--మౌలాలి ప్రాంతానికి చెందిన శ్రీహరి, పెద్దాపూర్‌కు చెందిన వినయ్, కుత్బుల్లాపూర్‌లో మీటర్ రీడర్‌గా పనిచేస్తున్న కిరణ్ మృతి చెందడం ఉద్యోగుల్లో తీవ్రఆందోళన కలిగించిందని జేఏసీ నాయకులు తెలిపారు. కిరణ్ గుండెపోటుతో మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుల్లో ఇద్దరు మీటర్ రీడర్లు ఉండటంతో వారి పని పరిస్థితులు, విధుల భారం, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ జరపాలని జేఏసీ కోరింది. అయితే మరణాలకు పని ఒత్తిడే ప్రత్యక్ష కారణమని ముందస్తుగా నిర్ధారించకుండా, అన్ని అంశాలను పరిశీలించి వాస్తవ కారణాలను ప్రభుత్వం వెలుగులోకి తీసుకురావాలని స్పష్టం చేసింది.

### జీతాలు ఆలస్యం చేయడం సరికాదు

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలను IFMS పోర్టల్‌లో నమోదు చేయకపోవడం, జీతాల చెల్లింపుల్లో జాప్యం చేయడం వల్ల ఉద్యోగులపై ఆర్థిక, మానసిక ఒత్తిడి మరింత పెరుగుతోందని జేఏసీ ఆరోపించింది. ఇప్పటికే ఉద్యోగ భద్రతపై అనిశ్చితి, పెరిగిన పని భారం, సిబ్బంది కొరత వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులకు జీతాలు కూడా సకాలంలో అందకపోవడం ఆందోళనకరమని పేర్కొంది. పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించడంతో పాటు ప్రతి నెల సకాలంలో వేతనాలు అందేలా చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేసింది.

### కమిషన్ విధానాలతో ఉద్యోగ భద్రతకు ముప్పు

మీటర్ రీడర్లకు సంబంధించి కమిషన్ ఆధారిత కొత్త టెండర్ విధానాలను తీసుకురావడం ద్వారా ఏళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించే పరిస్థితులు కల్పించవద్దని జేఏసీ కోరింది. కొత్త టెండర్లు, కాంట్రాక్టుల పేరుతో అనుభవజ్ఞులైన ఉద్యోగుల ఉపాధిని దెబ్బతీయ కుండా, ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసింది.

### రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

విధి నిర్వహణలో మృతి చెందిన ముగ్గురు ఉద్యోగుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని జేఏసీ డిమాండ్ చేసింది. ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరింది. హైదరాబాద్ జలమండలి చైర్మన్‌గా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉన్నందున ఆయన ఈ వ్యవహారంలో ప్రత్యేకంగా జోక్యం చేసుకుని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం



చూపాలని విజ్ఞప్తి చేసింది.

### పృథ్వీరాజ్, పులి లక్ష్మయ్య తదితరుల అరెస్టులపై నిరసన

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై వారికి అండగా నిలిచిన తెలంగాణ ఉద్యమకారుడు పృథ్వీరాజ్, జేఏసీ చైర్మన్ పులి లక్ష్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణారెడ్డి, సురేష్ గౌడ్, విక్రమ్, ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి తదితరుల అరెస్టులను జేఏసీ తీవ్రంగా ఖండించింది. మృతి చెందిన ఉద్యోగికి అంతిమ వీడ్కోలు తెలియజేయడానికి వచ్చిన నాయకులను అరెస్టు చేయడం బాధాకరమని పేర్కొంది. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వం అరెస్టులకు పాల్పడటం సరైన విధానం కాదని జేఏసీ నాయకులు అన్నారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఐక్యం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. "ఉద్యోగి ప్రాణం విలువైనది. ఉద్యోగి కుటుంబ భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత. ఉద్యోగులపై ఒత్తిడి కాదు.. ఉద్యోగ భద్రత కావాలి. అరెస్టులు కాదు.. చర్చలు కావాలి. హామీలు కాదు.. తక్షణ పరిష్కారం కావాలి" అని జేఏసీ స్పష్టం చేసింది.

# కాసులు ఇచ్చినవారికే ఎక్సైజ్ పోస్టులు!

- ఇటీవలి సీఐ, ఎస్ఐ బదిలీలపై సమగ్ర విచారణ చేపట్టండి
- ఎక్సైజ్‌శాఖ కమిషనర్ తీరుపై రాచాల యుగంధర్ ధ్వజం



హైదరాబాద్, సెప్టెంబర్ 13: ఎక్సైజ్‌శాఖలో ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా జరిగిన సీఐ, ఎస్ఐ బదిలీలపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ డిమాండ్ చేశారు. బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచాల మాట్లాడుతూ రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ కమిషనర్ హరికిరణ్ తీవ్ర అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆయనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఆయనను రాష్ట్రం నుంచి సాగనంపాలని డిమాండ్ చేశారు. సీఐ, ఎస్ఐల బదిలీల్లో నిబంధనలకు పాతరేస్తూ డబ్బులు ఇచ్చినవారికే మంచి పోస్టింగ్స్ ఇచ్చారని విమర్శించారు. ఒక్కో పోస్టుకు రూ. 30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ముడుపులు తీసుకున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. దీంతోపాటు ఖమ్మం జిల్లా భద్రాచలంలో గంజాయి కేసులో ఫోర్జరీ సంతకాలు చేసిన సీఐపై ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. పట్టుకున్న గంజాయిని తక్కువగా చూపించి మిగిలింది అమ్ముకుని కోట్లు దండుకున్నాడని అనేక ఆరోపణలు ఉన్నాయని ధ్వజమెత్తారు. న్యాయస్థానాలను సైతం తప్పుదోవ పట్టించిన అవినీతి అధికారులను కమిషనర్ ఎందుకు కాపాడుతున్నారని నిలదీశారు. కమిషనర్ హరికిరణ్‌ను తిరిగి ఆంధ్రా ప్రాంతానికి సాగనంపే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖలో ఇంత జరుగుతున్నా సంబంధిత మంత్రి జూపల్లి కృష్ణారావు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు.

# తెలంగాణ సర్కార్‌ది భూదోపిడీ



- ఏపీ సర్కార్‌దేమో నీళ్ల దోపిడీ
- 22ఏ కింద కోటి ఎకరాలు బ్లాక్ లిస్ట్‌లో
- పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టు కింద ఇప్పటికే 200 టీఎంసీలు దోచుకున్న చంద్రబాబు
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 13: తెలంగాణ ప్రభుత్వం భూభారతి ద్వారా భూదోపిడీపై దృష్టి పెట్టి డబ్బులు సంపాదిస్తుంటే.. ఏపీ సర్కార్ జలదోపిడీపై కన్నేసి ఇప్పటివరకు పోతిరెడ్డిపాడు, వెలిగొండ ద్వారా 200 టీఎంసీలు దోచుకెళ్లిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన నల్లగొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్య కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. భూభారతి పోర్టల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఎకరాలను 22ఏ జాబితాలో పెట్టి చర్చలు, బ్లాక్‌మెయిల్స్‌తో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి డబ్బులు దండుకునే పనిలో పడ్డారని విమర్శించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భూములు కూడా నిషేధిత జాబితాలో పెట్టడంతో వారు కూడా గగ్గోలు పెడుతున్నారని తెలిపారు. 22ఏ ద్వారా ఆదాయ మార్గాలను వెతుక్కునే పనిలో తెలంగాణ ప్రభుత్వం ఉంటే.. అక్కడ ఏపీ సీఎం చంద్రబాబు శ్రీశైలం నుంచి సాగర్‌కు వచ్చే నీళ్లను పోతిరెడ్డిపాడుతోపాటు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా దోచుకుపోతున్నట్టు విమర్శించారు. మిగులు జలాలను మాత్రమే పోతిరెడ్డిపాడుకు తీసుకెళ్లాలనే నిబంధనను గాలికి వదిలిన చంద్రబాబు పోతిరెడ్డిపాడు షట్టర్ సైతం పగులగొట్టి ఇప్పటి దాక సుమారు 200 టీఎంసీలు తీసుకెళ్లినా సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సైతం కనీసం కేఆర్ఎంబీకి లెటర్ రాయలేదని దుస్థితిలో ఉన్నారని మండిపడ్డారు. వెలిగొండకు ట్రయల్ రన్ మాత్రమే చేస్తామన్న ఏపీ సర్కార్.. నీళ్లు దోచుకెళ్తున్నా రేవంత్‌రెడ్డి పట్టించుకోవటం లేదని ధ్వజమెత్తారు. పలు కారణాలతో బీఆర్ఎస్ సర్కార్ పదిలక్షల ఎకరాలు ధరణిలో బీ క్యాటగిరీలో పెడితే కాంగ్రెస్ సర్కార్ మాత్రం 22ఏ కింద కోటి ఎకరాలు బ్లాక్ చేసిందని.. ప్రధానంగా హైదరాబాద్ సమీపంలో పెద్ద ఎత్తున నిషేధిత జాబితాలో చేర్చిందని ఆరోపించారు. ఎల్ నినో వల్ల వర్షాలు లేక నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం జిల్లాలు గొంతు తడుపుకోవటానికి ఇబ్బందులు పడుతుంటే సాగర్‌లో నీళ్లున్నా ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. కనీసం 30టీఎంసీలు ఇచ్చినా పంటలు పండటంతోపాటు తాగునీటి సమస్య కూడా తీరుతుందని చెప్పారు. తెలంగాణ సర్కార్ ఇక్కడి రైతుల రక్తం తాగుతూ.. ఏపీ సర్కార్‌కు అమ్ముడుపోయిందని విమర్శించారు. ప్రస్తుతం రెండు పంటలకు నీళ్లిచ్చే అవకాశం ఉన్నదని, అయితే సర్కార్ మాత్రం ఒక్క పంటకైనా ఇచ్చే ఆలోచన చేయడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీకి వస్తే వారి అవినీతిపై మాట్లాడుతామోనన్న భయంతో తమను అకారణంగా బహిష్కరించిందని అన్నారు. అందుకోసమే మాక్ అసెంబ్లీ నిర్వహించినట్టు తెలిపారు. ఈ సర్కార్ తీరు మారకపోతే ఊరూరా మాక్ అసెంబ్లీ నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ సరార్‌ది 33 వేల కోట్ల కుంభకోణం

## భారీ భూ దోపిడీపై విచారణ జరుపండి

### బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : శాసనసభ సమావేశాల్లో ప్రజాసమస్యలను గాలికొదిలేసి కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన భూ అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నదని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సభలో అవినీతిని ప్రశ్నిస్తున్న బీజేపీ గొంతును మైకులు కట్ చేస్తూ అణచివేస్తున్నారని మండిపడ్డారు. నిషేధిత 22ఏ జాబితాపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ 4 గంటలపాటు మతిభ్రమించినట్టు సంబంధం లేకుండా మాట్లాడారే తప్ప 50 లక్షల మంది రైతులు, పేదలకు ఎలాంటి పరిషారం చూపలేదని, ఈ మొత్తం భూ బాగోతంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్‌లోని ఐడీపీఎల్‌కు చెందిన రూ.33 వేల కోట్ల విలువైన 333 ఎకరాల భూమి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లినా వెనక్కు తీసుకోకపోవడంలో ప్రభుత్వ పెద్దలకు 30 శాతం వాటాలు ఉన్నాయా అని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉంటూనే రూ.1,400 కోట్ల కాంట్రాక్టులను రూ.4వేల కోట్లకు పెంచుకోవడం ముమ్మాటికీ క్విడ్-ప్రో-కో అని ధ్వజమెత్తారు. ఈ విషయంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు, గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

# దేవరుప్పులలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ!

హైదరాబాద్, సెప్టెంబర్ 13: దేవరుప్పుల మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని,రేషన్ సేవల్లో పారదర్శకత పెంచేందుకే రేవంత్ సర్కార్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తుందని,ఆధునిక భద్రతా లక్షణాలతో రూపొందించిన ఈ కార్డుల్లో క్యూఆర్ కోడ్ వంటి సదుపాయాలు ఉండటంతో రేషన్ సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు పారదర్శకత పెరుగుతుందని,అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,లబ్ధిదారులు తమ రేషన్ కార్డు వివరాలను సక్రమంగా పరిశీలించుకోవాలని,గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీపై నిర్లక్ష్యం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేదల సంక్షేమం కోసం నూతన రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను అమలు చేస్తోందని,ప్రజా పాలన ద్వారా అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్ర కోమలత,కార్యదర్శి సతీష్,వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య, గోడిశాల శ్రీనివాస్,కారుపోతుల సందీప్,రమేష్,కారోబార్ వెంకట్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## (మొదటిపేజీ తరువాయి)

## అసెంబ్లీనుంచి గెంటేశారు

ఊరేగుతున్నదని విమర్శించారు. 30శాతం కమిషన్ల ప్రభుత్వం అని రాష్ట్ర వ్యాప్తంగా కోడై కూస్తున్నదని చెప్పారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి చాలా అహంకారం తో మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జనగామ శాసనసభ్యుడు వట్టినాగుపల్లిలో 3వేల కోట్ల భూమి బూదాన్ భూమి తీసుకున్నా అని చెప్పటం హస్యాస్పదమన్నారు. దాని వివరాలను ఆధారాలతో వివరించారు. నీకు నీతి నిజాయితీ, చీము నెత్తురు ఉంటే, 29 ఎకరాల భూమి తనది అని రుజువు చేయాలని సవాల్ విసిరారు. ఆ విషయాన్ని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్నారు. లేదంటే సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## భూభారతి ఫెయిల్.. ధరణిపై ఫైర్..

ఒక్క రోజుల్లో పుట్టలేదు అధ్యక్షా. ఎంతో అధ్యయనం తర్వాతే దీన్ని తీసుకొచ్చాం. మా అధికారులు దేశమంతా తిరిగి 18 రాష్ట్రాల చట్టాలను పరిశీలించి భూభారతి చట్టాన్ని రూపొందించారు. ఎక్కడా ఎలాంటి తప్పులు, స్కామ్‌లు జరుగకుండా అత్యంత పకడ్బందీగా రైతుల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చాం'- ఇవీ భూభారతి పోర్టల్‌పై శనివారం అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి చెప్పిన మాటలు. కానీ, ఇందుకు పూర్తి విరుద్ధంగా భూభారతి పోర్టల్ స్కామ్‌లకు నిలయంగా మారిందనే ఆరోపణలున్నాయి. ఇందుకు జనగామ, యాదాద్రి భువనగిరితోపాటు పలు జిల్లాల్లో వెలుగుచూసిన చలాన్ స్కామ్‌లను ఉదాహరణగా చూపుతున్నారు. భూభారతి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్లకు సంబంధించి చలాన్ల చెల్లింపులో మీ-సేవ నిర్వాహకులు భారీ స్కామ్‌కు తెగబడ్డారు. భూభారతి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకొని కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును నొక్కేశారు. ఈ పోర్టల్ ఆధారంగా చలాన్ నిధులను ప్రభుత్వానికి వెళ్లనివ్వకుండా చేసి వారి జేబుల్లోకి మళ్లించుకున్నారు. గతంలో ఇది పెద్ద సంచలనంగా మారింది. ఆ ఒక్క జిల్లాలోనే సుమారు రూ. 52 కోట్లు నొక్కేశారు. ఇలా సుమారు 1,390 డాక్యుమెంట్లకు సంబంధించిన నిధులు నొక్కేసినట్టు విచారణలోనే తేలింది. భూభారతి పోర్టల్ వేదికగా మరో భారీ కుంభకోణం జరుగుతున్నదనే ఆరోపణలున్నాయి. అసైన్డ్ భూములు పట్టా భూములుగా మారుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌తోపాటు చుట్టపక్కల జిల్లాల్లో ఇది జోరుగా జరుగుతున్నదనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వంలోని బడా నేతలు భూభారతిని అడ్డుపెట్టుకొని అక్రమాలు చేస్తున్నారనే విమర్శలున్నాయి. తద్వారా వేల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకరి పేరుపై ఉన్న భూమి మరొకరి పేరుపైకి రిజిస్ట్రేషన్ కావాలంటే, పట్టాదార్ కచ్చితంగా ఆఫీసుకు రావాలి. కానీ, భూభారతిలో భూ యజమాని ఎమ్మార్వో ఆఫీసుకు రావాల్సిన అవసరం లేదు! ఆ వ్యక్తి లేకున్నా, ఆయన భూమి ఇతరుల పేరు మీదికి మారిపోతున్నది. ఇలా వందల సంఖ్యలో భూలావాదేవీలు జరిగినట్టు తెలిసింది. భూమి అమ్మే వ్యక్తి లేకుండానే, ఆ భూమి ఇతరుల పేరుపై రిజిస్ట్రేషన్ అవుతున్నదని తెలిసింది. ఇలా సుమారు 9,200 డాక్యుమెంట్లు మారినట్టు తెలిసింది. తమ అధికారులు 2025 డిసెంబర్ 3న తప్పుడు నివేదిక అప్‌లోడ్ చేయడంతోనే ఈ సమస్య ఏర్పడిందని స్వయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అంగీకరించారు. భూభారతి వేదికగా మరో స్కామ్ జరిగిందని మంత్రి పరోక్షంగా అంగీకరించారనే విమర్శలున్నాయి. తాజాగా తెర మీదికి వచ్చిన 22ఏ నిషేధిత భూముల వివాదం కూడా భూభారతి పోర్టల్ ద్వారానే జరుగడం గమనార్హం. దీని వెనుక కూడా భారీ స్కామ్ దాగి ఉన్నదనే ఆరోపణలున్నాయి.

## అర్ధరాత్రి అన్నదాతల అరెస్ట్..

వరకు గ్రామానికి వెళ్లబోమని రైతులు స్పష్టంచేశారు. దీంతో డీఎస్పీ శ్రీనివాస్ ఎమ్మెల్యేతో ఫోన్‌లో మాట్లాడించారు. వినాయక చవితి తర్వాత మాట్లాడుదామని అప్పటివరకు ఆందోళన విరమించాలని ఎమ్మెల్యే కోరడంతో వారు కాల్లాపూర్‌కు వెళ్లేందుకు అంగీకరించారు. కాల్లాపూర్ రైతులను కలిసేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులను జాఫర్‌పల్లి స్టేజీ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం జరిగింది. రైతులను కలిసేందుకు వెళ్తున్నానని, ఎందుకు అడ్డుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సీఐ కొండల్‌రెడ్డిని ప్రశ్నించారు. అయినా కాల్లాపూర్‌కు వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్ట్ చేశారు. కులకచర్ల పోలీస్‌స్టేషన్‌కు మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని తీసుకెళ్లినట్టు తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అనంతరం సొంత పూచీకత్తుపై మాజీ ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ శ్రేణులను వదిలిపెట్టారు. పరిగిలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అబద్ధాలు చెప్పడంతోనే కాల్లాపూర్ రైతులు ఆందోళనకు దిగారని, వారిని అరెస్ట్ చేయడమేందని ప్రశ్నించారు. రైతులకు సంఘీభావంగా వెళ్తున్న తనను కూడా పోలీసులు అడ్డుకోవడమేందని నిలదీశారు. అభివృద్ధికి తామెప్పుడూ వ్యతిరేకం కాదని, భూ సేకరణ చేసినప్పుడు రైతులు కోరుకున్న విధంగా పరిహారంతోపాటు వారిని ఒప్పిస్తే బాగుండేదని పేర్కొన్నారు. పట్టా పంట భూములను తీసుకోవడం సరికాదని, ప్రభుత్వం వెంటనే భూ సేకరణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల తరఫున బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## సారీ చెప్పలేదని బర్తరఫ్ చేస్తరా..

మీద సారీ.. అని రాసివ్వు' అంటే 'పదవి ఉంటే ఉంటది.. పోతే పోతది అని సారీ చెప్పలేదు' అని స్పష్టంచేశారు. సురేఖది, తనది ఒకటే మాట అని చెప్పారు. తాను కాంగ్రెస్ పార్టీ మారే ప్రసక్తేలేదని తాజా మాజీ మంత్రి కొండా సురేఖ తేల్చిచెప్పారు. 'మీరెక్కడికీ వెళ్లొద్దు.. పార్టీ మిమ్మల్ని చూసుకుంటుంది. మీకు తగిన స్థానం కల్పిస్తుంది' అని తమకు పైనుంచి ఫోన్లు వస్తున్నాయని చెప్పారు. బీసీలు, మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నది రాహుల్‌గాంధీ ఆలోచన కానీ, దురదృష్టవశాత్తు తానే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ అయ్యాయని సు రేఖ ఆవేదన వ్యక్తంచేశారు. అంతమాత్రాన బాధపడటం లేదని, అకారణంగా తప్పించడమే బాధ కలిగిస్తున్నదని ఆమె చెప్పారు. ఎవరెన్ని ప్రయత్నా లు చేసినా వచ్చే ఎన్నికల్లో వరంగల్ తూర్పు టికెట్ తనదేనని ధీమా వ్యక్తంచేశారు. త్వరలో కొండా మురళికి మంచి అవకాశం రాబోతున్నదని, అందు కు తమకు సంకేతాలు వచ్చాయని వెల్లడించారు. తాను రాజీనామా చేస్తే పోటీచేయటం కాదు ద మ్ముంటే కార్పొరేటర్‌గా గెలిచి చూపించాలని ఎమ్మె ల్సీ సారయ్యకు సురేఖ సవాల్ విసిరారు.

## పంచముఖాలతో సిద్ధమైన ఖైరతాబాద్ మహా గణపతి



హైదరాబాద్, సెప్టెంబర్ 13:

హైదరాబాద్‌లో వినాయక చవితి సందడి మొదలవుతోంది. సిటీలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచే ఖైరతాబాద్ మహా గణపతి పూజలందుకునేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సారి ఖైరతాబాద్ మహాగణపతి విభిన్న రూపంలో భక్తులను ఆకట్టుకోనున్నాడు. పంచముఖ సంకటహర మహాగణపతిగా దర్శనమివ్వబోతున్నాడు. 69 అడుగుల ఎత్తుతో ఐదు పడగలు, పంచముఖాలతో గణపతి రూపాన్ని తీర్చిదిద్దారు. మహాగణపతికి ఒకవైపు సోమనాథ్ జ్యోతిర్లింగం.. మరోవైపు కాళికామాత విగ్రహాలను ఏర్పాటు చేశారు. దీంతో.. ఖైరతాబాద్ బడా గణేష్ ప్రాంగణం ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది

## ఈ నెలాఖరులో సిరిసిల్లలో సిఎం
# రేవంత్‌రెడ్డి బహిరంగ సభ

- కేకే మహేందర్‌రెడ్డి



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :
సిరిసిల్ల నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం గా ఈ నెల చివరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సిరి సిల్లలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు కాం గ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేం దర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం నిర్వహించిన విలేక రుల సమావేశంలో మహే ందర్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారశైలి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని ఆరోపించారు. తమ బండారం బయటపడుతుందనే భయంతోనే అసెంబ్లీకి రాకుండా కుట్రపూరితంగా వ్యవహ రి స్తున్నారన్నారు . కేసీఆర్ ఫామ్‌హౌస్ నుంచి వచ్చిన ఆదేశాలతో అసెంబ్లీ గేటు వద్ద బూతులు తిట్టడం, దాడు లకు పాల్పడటం ద్వారా సస్పెన్షన్‌కు గురయ్యారని ఆరో పించారు. దళిత స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలు అవమానించారని, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు పసుపునీళ్లతో శుద్ధి చేయడం ద్వారా దళితుల ఆత్మగౌరవాన్ని కించపరి చారని అన్నారు. ఇనుప కంచెలను ఛేదించి ప్రజాస్వామ్య హక్కులను పునరుద్ధ రించిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుం దని పేర్కొ న్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టిందని విమర్శించారు. ధరణి పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుదేనని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.6,750 కోట్ల వడ్డీ చెల్లి స్తూనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగి స్తోందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఇళ్లులేని పేదల కోసం 5,500 ఇళ్లు మంజూరు చేశామని, 15 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు కోటి మంది మహి ళలను కోటీశ్వరులను చేయాలన్నది సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మె ల్యే కేటీఆర్ నియోజకవర్గ సమస్యలను పట్టించుకోకుండా అధికారమే పరమావధిగా రాష్ట్రవ్యాప్తంగా తిరుగు తున్నా రని, సిరిసిల్ల ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్లాల్సిన బాధ్యత కేటీఆర్‌కు లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు, మండల మాజీ అధ్యక్షుడు హమీద్, రాజనర్సింహారెడ్డి, బల రాంరెడ్డి, ఎలుక రాజు, గంగీ స్వామి, అజీమ్, బాల్‌రెడ్డి, భాస్కర్‌నాయక్, విఠల్‌నాయక్, సంతోష్, శ్రీనివాస్, రఘువీర ప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

- ఓటు బ్యాంకు రాజకీయాలతో చరిత్రను విస్మరిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్..
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా ఆదివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని బీజేపీ నాయకులు శుద్ధి చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భ ంగా గోపి మా ట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిం దన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ పో లోతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీన మైం దని తెలిపారు. 1948 సెప్టెంబర్ 13న ప్రారంభమైన ఆపరే షన్ పోలో అనంతరం నిజాం భారత సైన్యానికి లొంగి పోవ డంతో సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత దే శంలో విలీనమైందన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికా రం లో ఉన్న సమయంలోనూ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలో ఉన్నప్పటికీ ఓటు బ్యాంకు రాజకీ యాల కార ణంగా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించే ందుకు వెనకడుగు వేస్తున్నాయని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా పరిమితం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసా గిస్తోందని అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి మహనీయుల త్యాగాలను భావితరాలకు చాటి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్య క్షులు బర్కం లక్ష్మి, శీలం రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గొప్పడి సురేందర్‌రావు, అధికార ప్రతినిధులు నవీన్ యాదవ్, రాజాసింగ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అంకిరెడ్డి, పల్లె గ్రామ సర్పంచ్ రాగుల రాజురెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉడుగుల యాదగిరి, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సాబీర్, ధార్మిక సెల్ కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామ్‌ప్రసాద్, సిరి సిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండ నరేష్, ఉరవకొండ రాజు, మెరుగు శ్రీని వాస్, వేములవాడ కౌన్సిలర్ వంగల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- మట్టి వినాయకులనే పూజిద్దాం
- మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమా



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:
పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి వినాయక చవితి ఉత్సవాలను నిర్వ హించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమా పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమనికి తుల ఉమా ముఖ్య అతిథిగా హాజరై, మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుల ఉమా మాట్లాడుతూ.. మన సాంప్రదాయాలను కాపాడుకుంటూనే పర్యావరణాన్ని పరి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయన రం గులతో తయారు చేసిన విగ్రహాలు నిమజ్జనం అనంతరం నీటిలో పూర్తిగా కరగకపో వడంతో పర్యావరణానికి హాని కలిగించే అవకాశం ఉంద న్నారు. ఎంత పెద్ద విగ్రహం ఏర్పాటు చేశామన్నదానికంటే పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను ప్రతిష్ఠిం చడానికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేటితరం పర్యావరణ పరిరక్షణకు కృషి చేసి భావితరాలకు స్వచ్ఛమైన వాతా వర ణాన్ని అందించాలని కోరారు. ప్రజలందరూ మట్టి, సహజ రంగులతో తయారైన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినా యక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే ప్రెస్‌క్లబ్‌లో ప్రతిష్ఠించేందుకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్‌కు పార్టీ తరఫున మట్టి వినాయక విగ్ర హాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, సిరిసిల్ల శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సి పల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, పట్టణ కార్యదర్శి మ్యాన రవి, బొల్లి రామ్మోహన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఖతార్‌లో ఘనంగా నిఖత్ జరీన్‌కు సత్కారం..

### భారత రాయబారి డా. శ్రీకర్ రెడ్డి కొప్పుల చేతుల మీదుగా ఫెలిసిటేషన్..



బలగం టీవీ, దోహా:
రెండుసార్లు ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్, అర్జున అవార్డు గ్రహీత నిఖత్ జరీన్‌కు ఖతార్‌లో ఘన సత్కారం లభించిం ది. ఖతార్ ప్రీమియర్ లీగ్ (QPL), తెలుగు స్పోర్ట్స్ అసో సియేషన్ (టూసా) ఆధ్వర్యంలో గురువారం దోహాలోని ICC అశోక హాల్‌లో "ఫెలిసిటేషన్ & కమ్యూనిటీ మీట్" కార్యక్ర మాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత రాయబారి గౌరవనీయులు డా. శ్రీకర్ రెడ్డి కొప్పుల ముఖ్య అతిథిగా హాజరై నిఖత్ జరీన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిఖత్ జరీన్ యువతకు, ముఖ్యంగా మహిళలకు గొప్ప స్ఫూర్తిదాయకమని అన్నారు. కఠోర శ్రమ, పట్టుదలతో ప్రపంచ వేదికపై భారత జెండాను ఎగురవేసి దేశానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంసిం చారు. ఆమె విజయాలు లక్షలాది మంది యువ క్రీడాకారు లకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. భారత రాయ బార కార్యాలయం ఫస్ట్ సెక్రటరీ హరీష్ పాండే విశిష్ట అతిథి గా పాల్గొన్నారు. కార్యక్రమంలో ISC అధ్యక్షులు జనాబ్ అబ్దు ల్ రెహ్మాన్, ICC అధ్యక్షులు శ్రీ మణికంటన్, ICBF అధ్య క్షులు షనవాస్ బావా, IBPC అధ్యక్షులు తాహా మహ్మద్, ICBF సలహా మండలి చైర్మన్ శ్రీ ప్రసాద్, మాజీ ICC ప్రధాన కార్యదర్శి శ్రీ. కృష్ణ కుమార్, నూరా గ్రూప్ అడ్వైజర్ అస్నా నఫీజ్, QPL అధ్యక్షులు సిరాజ్ అన్సారి, TSA అధ్యక్షులు శ్రీధర్ అబ్బగౌని తదితరులు పాల్గొని ప్రసం గించారు. ఈ సందర్భంగా నిఖత్ జరీన్ తన క్రీడా ప్రయా ణం లోని అనుభవాలను, విజయాల వెనుక ఉన్న కృషిని పం చుకున్నారు. తన కుటుంబం, భారతీయ కమ్యూనిటీ నుంచి లభించిన ప్రేమ, ప్రోత్సాహం, మద్దతుకు ఆమె కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమానికి ఖతార్‌లోని పెద్ద సంఖ్యలో భారతీయులు, క్రీడాభిమానులు హాజరై నిఖత్ జరీన్‌కు అభినందనలు తెలిపారు.

ఆమెతో ముచ్చటించి, తమ అభి .మానాన్ని వ్యక్తం చేశారు. భారత క్రీడా రంగంలో నిఖత్ జరీన్ సాధిం చిన విజయాలను కొనియాడుతూ, ఆమె భవిష్యత్ ప్రస్థానం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# సంపాదకీయం

## బ్రిక్స్‌కు సరికొత్త దిశ..

ప్రపంచ ఆర్థిక, రాజకీయ యవనికపై శరవేగంగా మారుతున్న సమీకరణల నడుమ భారత్ మరో చారిత్రక ఘట్టానికి ఆతిథ్యమిస్తోంది. ఢిల్లీ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు విశ్వశాంతికి, ప్రపంచ మానవాళి సంక్షేమానికి సరికొత్త దిశను నిర్దేశిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న వేళ... ఆహారం, ఇంధనం, ఆరోగ్యం, విపత్తుల నిర్వహణ, కీలకమైన సరఫరా వ్యవస్థల పరిరక్షణే లక్ష్యంగా ఈ రెండు రోజుల సదస్సు సాగుతుంది. సవాళ్లతో కూడుకున్న ప్రపంచ పరిస్థితులలో ఒక బలమైన అనుసంధానకర్తగా తన నాయకత్వాన్ని చాటుకునేందుకు భారత్ ముందుకు సాగుతుంది. మరోవైపు ఈ ఏడాది బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం చారిత్రాత్మకమైనదని ప్రధాని మోదీ అభివర్ణించారు. బ్రిక్స్ ఏర్పడి 20 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో.. ఈ వేదిక ఇప్పుడు కొత్త దశలోకి అడుగుపెడుతోంద న్నారు. 20 ఏళ్ల వయసు మానవ జీవితంలో పరిపక్వత, బాధ్యతలు పెరిగే దశకు సంకేతమని.. అదే విధంగా బ్రిక్స్ కూడా తన పరిణతి దశకు చేరుకుందని ప్రధాని వ్యాఖ్యానించారు. గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ వేదికపై బ్రిక్స్ ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు. ఎవరికీ వ్యతిరేకంగా కాకుండా.. అందరినీ కలుపుకొని ముందుకు సాగాలన్నదే బ్రిక్స్ విధానంగా ఉండాలని ఆయన అన్నారు. సభ్య దేశాల మధ్య ఐక్యత, ఏకాభిప్రాయాన్ని స్పష్టమైన ఫలితాలుగా మార్చాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రసంగంతో ప్రారంభమైంది. బ్రిక్స్ అధ్యక్ష బాధ్య తలను భారత్ నిర్వహిస్తున్న నేపథ్యంలో.. ప్రపంచ పాలనలో సంస్కరణలు, గ్లోబల్ సౌత్‌కు సముచిత ప్రాతినిధ్యం, ఆర్థిక సంస్థల్లో మార్పులు వంటి అంశాలపై ప్రధాని మోదీ తన ప్రసంగంలో స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాబోయే 20 ఏళ్లకు బ్రిక్స్ ఒక కొత్త, ప్రతిష్టాత్మక అజెండాతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారత్ బ్రిక్స్ అధ్యక్షత ప్రజా కేంద్రిత, మానవతా ప్రథమ విధానం ఆధారంగా కొనసాగుతోందని ప్రధాని మోదీ చెప్పారు. సౌలభ్యం, ఆవిష్కరణ, సహకారం, స్థిరత్వం తమ ప్రాధాన్యతలని వెల్లడించారు. ప్రపంచ పాలనలో సంస్కరణలకు సంబంధించి సమగ్ర రోడ్‌మ్యాప్ రూపొందించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ రోడ్‌మ్యాప్‌కు ప్రాతినిధ్యం, స్పందన/జవాబుదారీతనం, నియమాల రూపకల్పన అనే మూడు అంశాలు ప్రాతిపదికగా ఉండాలని సూచించారు. ప్రపంచ వ్యవస్థలో అన్ని దేశాలకు సముచిత ప్రాతినిధ్యం ఉండాలని, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలు మరింత సమగ్రంగా ఉండాలని ఆయన అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలను ఇకపై వాయిదా వేయకూడదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ అంశంపై చర్చలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా నిర్దిష్ట కాలపరిమితి, స్పష్టమైన ఫలితాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పరిస్థితులు మారుతున్నప్పటికీ అంతర్జాతీయ సంస్థల్లో ప్రాతినిధ్య వ్యవస్థ మాత్రం మార్పులకు అనుగుణంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రపంచ వాస్తవాలకు అనుగుణంగా అంతర్జాతీయ సంస్థలను సంస్కరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్న దేశాలకు గ్లోబల్ ఎకనామిక్ గవర్నెన్స్‌లో తగిన పాత్ర లభించాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆర్థిక సంస్థల్లో ఓటింగ్ హక్కులు, నాయకత్వ పదవులు, విధాన ప్రాధాన్యతలు నేటి ఆర్థిక వాస్తవాలకు అనుగుణంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ ఆర్థిక వృద్ధికి కీలకంగా ఉన్న దేశాలు.. ప్రపంచ ఆర్థిక పాలనను రూపొందించే ప్రక్రియలో కూడా తగిన స్థానం పొందాలని స్పష్టం చేశారు.రాబోయే 20 ఏళ్లకు కొత్త, ప్రతిష్టాత్మక అజెండాతో బ్రిక్స్ ముందుకు సాగాలని ప్రధానమంత్రి మోదీ ప్రతిపాదించారు. ప్రతి ఏడాది బ్రిక్స్ అధ్యక్ష పదవి మారుతున్నప్పటికీ.. దీనివల్ల సంస్థాగత కార్యక్రమాల వేగం తగ్గకూడదన్నారు. ఇందుకోసం 'కొనసాగింపు మరియు అమలు యంత్రాంగం' ఏర్పాటు చేయాలని భారత్ ప్రతిపాదిస్తోందని తెలిపారు. దీని కింద బ్రిక్స్ కార్యక్రమాలు, నిర్ణయాలు, ఫలితాలను ట్రోయికా ద్వారా పర్యవేక్షించవచ్చని సూచించారు. ప్రపంచ సంక్షోభాలను ఎదుర్కొనే విషయంలో గ్లోబల్ సౌత్ దేశాలు ముందువరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియల్లో మాత్రం వెనుకబడి ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ.. 'విశేషాధికారాల పిరమిడ్'ను 'భాగస్వామ్య వేదిక'గా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రతి దేశం గొంతు వినిపించేలా, ప్రతి సభ్యుడికి భాగస్వామ్యం ఉండేలా ప్రపంచ వ్యవస్థ మారాలని అన్నారు. అంతర్జాతీయ నిర్ణయాల్లో మానవాళి అభివృద్ధినే కేంద్రంగా ఉంచాలని ప్రధాని స్పష్టం చేశారు.మొత్తంగా.. బ్రిక్స్ 20 ఏళ్ల ప్రయాణాన్ని కొత్త దశగా అభివర్ణించిన ప్రధాని మోదీ.. రాబోయే రెండు దశాబ్దాలకు సంస్థను మరింత ప్రభావవంతమైన, సమగ్ర, ఫలితాల ఆధారిత వేదికగా మార్చేందుకు భారత్ తరఫున పలు కీలక ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా సంస్కరణలు, గ్లోబల్ ఆర్థిక సంస్థల్లో మార్పులు, గ్లోబల్ సౌత్‌కు సముచిత ప్రాతినిధ్యం వంటి అంశాలపై మోదీ ప్రసంగం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఏదేమైనా ఈసారి భారత్ లో జరిగే ఈ సదస్సుపై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నేడు రెండవ రోజు జరిగే పరిణామాలపైనే ఎక్కువగా దృష్టి సారించవచ్చునని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## పండుగ వేళ TGSRTC 'స్పెషల్' బాదుడు - ఛార్జీలు పెంపు..!!

పండుగ వేళ ఆర్టీసీ ప్రయాణీకుల పైన భారం మోపుతోంది. రద్దీ వేళ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన ఆర్టీసీ 50 శాతం మేర అదనపు ఛార్జీలను వసూలు చేస్తోంది. వినాయక చవితి.. వరుసగా వచ్చిన సెలవులతో బస్టాండ్లు ప్రయాణీకులతో రద్దీగా మారాయి. దీంతో.. దీనిని సొమ్ము చేసుకునే విధంగా ఆర్టీసీ అదనపు ఛార్జీలను వసూలు చేస్తోంది. పండుగ రోజుల్లో ఈ రకమైన బాదుడు పైన సామాన్య ప్రయాణీకులు ఆర్టీసీ పైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ పండుగ రోజుల్లో ప్రయాణీకుల పై స్పెషల్ బాదుడు మొదలు పెట్టింది. రాష్ట్రంలో ప్రత్యేక బస్సుల్లోనే మాత్రమే అదనపు చార్జీలు వసూలు చేస్తున్నామని రవాణాశాఖ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. పండుగల వేళ సాధారణ చార్జీల కంటే గరిష్ఠంగా 1.5 రెట్లు అంటే 50 శాతం అదనంగా పెంచుకునే వెసులుబాటును 2003 నాటి జీవో నం.16 కల్పించిందని తెలిపింది. పండుగల్లో ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులతో వెళ్లినప్పటికీ, తిరుగు ప్రయాణంలో మాత్రం ఖాళీగా రావాల్సి వస్తు న్నాయని వివరించింది. నిర్వహణ ఖర్చులను భర్తీ చేసేందుకు గరిష్ఠంగా 50శాతం అదనపు చార్జీలు వసూలు చేస్తున్నట్టు వెల్లడించింది. హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు, ఉద్యోగులు సొంతూళ్లకు వెళ్లేందుకు బస్టాండ్లకు రావడంతో ప్రయాణికులతో కిటకిటలాడాయి. రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం పడిగాపులు కాయాల్సి వచ్చింది. అయితే.. హైదరాబాద్ నుంచి జిల్లాలకు వెళ్లే పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి ఉచిత ప్రయాణ సేవలు కొనసాగించారు. కాగా.. హైదరాబాద్- విజయవాడ హైవేపై శనివారం విపరీతమైన వాహన రద్దీ నెలకొంది. హైదరాబాద్ నుంచి హైవేపై మూడు వరసలుగా వచ్చే వాహనాలు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోకి చేరే సరికి రెండు వరుసలుగా మారాల్సి వస్తోంది. పట్టణంలోని హైవేపై ఫ్లై ఓవర్‌ను నిర్మిస్తుండడంతో వాహనాలను సర్వీస్ రోడ్ల వెంట పంపిస్తున్నారు.

# టాటా సన్స్ కు ఆర్‌బీఐ అనూహ్య షాక్







**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** దేశంలో అతిపెద్ద పారిశ్రామిక దిగ్గజం టాటా గ్రూప్ కు ఇవాళ ఆర్బీఐ గట్టి షాక్ ఇచ్చింది. నియంత్రణ పరిధి లేని అన్‌రిజిస్టర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీగా కొనసాగేందుకు టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ చేసిన విజ్ఞప్తిని ఆర్బీఐ తిరస్కరించింది. ఈ కీలక నిర్ణయంతో టాటా సన్స్ తప్పనిసరిగా పబ్లిక్ ఇష్యూకు వెళ్లి, స్టాక్ మార్కెట్లలో కచ్చితంగా లిస్ట్ కావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆర్బీఐ నిబంధనల ప్రకారం టాటా సన్స్‌ను ఎన్‌బీఎఫ్‌సీ-అప్పర్ లేయర్ కేటగిరీ కింద అత్యంత ప్రాధాన్యత కలిగిన విభాగంగా వర్గీకరించారు. ఈ హోదా నుంచి మినహాయింపు పొంది, తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌ను స్వచ్ఛందంగా ఉపసంహరించుకోవడానికి టాటా సన్స్ అనుమతి కోరింది. అయితే ఈ ప్రతిపాదనను ఆర్బీఐ తిరస్కరించింది. అప్పర్ లేయర్ ఎన్‌బీఎఫ్‌సీలకు వర్తించే నిబంధనలన్నింటినీ తక్షణం కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది. ఆర్బీఐ కొత్త స్కేల్ ఆధారిత నిబంధనల ప్రకారం లక్ష కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ఆస్తులు కలిగిన ఆర్థిక సంస్థలను ఎన్‌బీఎఫ్‌సీ-అప్పర్ లేయర్‌గా పరిగణిస్తారు. టాటా సన్స్ నేరుగా ప్రజల నుంచి నిధులు సేకరించనప్పటికీ, టాటా స్టీల్, టాటా పవర్, టాటా కెమికల్స్ వంటి గ్రూప్ లిస్టెడ్ కంపెనీల పెట్టుబడుల ద్వారా పరోక్షంగా ఇందులో ప్రజల నిధులు ఉన్నాయి. అందువల్ల నియంత్రణ పరిధిని పరిమితం చేసుకునేందుకు టాటా సన్స్ చేసిన ప్రయత్నాలకు ఆర్‌బీఐ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. టాటా సన్స్ లిస్టింగ్ ప్రక్రియపై టాటా ట్రస్ట్ బోర్డు సభ్యులలో తీవ్రమైన భిన్నాభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. టాటా ట్రస్ట్స్ చైర్మన్ నోయల్ టాటా సహా కొందరు మాజీ డైరెక్టర్లు సంస్థను క్లోజ్‌డ్ ప్రైవేట్ లిమిటెడ్‌గానే కొనసాగించాలని కోరుతున్నారు. మరోవైపు ట్రస్టీలు వేణు శ్రీనివాసన్, విజయ్ సింగ్‌లతో పాటు 18.3 శాతం వాటా కలిగిన మైనారిటీ షేర్‌హోల్డర్ అయిన షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ మాత్రం సంస్థ ఐపీఓకి వెళ్లాలని పూర్తి స్థాయిలో డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ టాటా సన్స్ స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయితే షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ భాగస్వామ్య వాటాల విక్రయం ద్వారా భారీగా నిధులు సమీకరించుకునే వీలుంటుంది. అలాగే కఠిన నియంత్రణల అమలు వల్ల టాటా సన్స్‌లో పారదర్శకత, కార్పొరేట్ గవర్నెన్స్ ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆర్‌బీఐ ఆదేశాల గడువు నేపథ్యంలో టాటా గ్రూప్ ఎలాంటి వ్యూహాత్మక అడుగులు ముందుకు వేస్తుందనేది ఇప్పుడు అత్యంత ఆసక్తికరంగా మారింది.

# యూపీ-బీహార్‌ను ముంచెత్తిన వరదలు




- భాగల్‌పూర్‌లో ఐదుగురు మృతి
- భాగల్పూర్‌లో నీట మునిగినజాతీయ రహదారి-80

**లక్నో/పాట్నా:** భారీ వర్షాల కారణంగా ఉత్తరప్రదేశ్, బీహార్‌లోని కొన్ని ప్రాంతాల్లో గంగా నది పొంగిపొర్లుతున్నది. భాగల్పూర్‌లో జాతీయ రహదారి 80 నీట మునిగింది. ఇదే ప్రాంతంలో ఐదుగురు మృతి చెందారు. యూపీలోని మొరాదాబాద్ వరదలకు అత్యంత తీవ్రంగా ప్రభావితమైంది. గెగానో ఘాట్ నీట మునిగింది. దీంతో ఇక్కడ అంత్యక్రియలు నిర్వహించలేకపోతున్నారు. వారణాసి మున్సిపల్ కార్పొరేషన్ పీఆర్ఓ సందీప్ శ్రీవాస్తవ మాట్లాడుతూ డ్రైనేజీ లైన్లు 1,300 కి.మీ.. విస్తరించి ఉన్నాయనన్నారు. వీటిలో నీరు నిలవట్లేదని లిపారు. బల్లకట్టుపై ప్రమాదకరంగా విద్యార్థుల ప్రయాణం వరద నీటితో పోటెత్తుతున్న నదిని తాళ్లతో కట్టి న ఒక ఇనుప బల్లకట్టుపై పాఠశాల విద్యా ర్థులు దాటుతున్న ఘటన బీహార్‌లో వెలుగు లోకి వచ్చింది. ముహానే నదికి వరదలు రావ డంతో స్కూల్‌కు వెళ్లేందుకు ప్రమాదకరంగా విద్యార్థులు ఆ బల్లకట్టుపై వెళ్లారు. పెద్దవారె వ్వరూ కూడా లేకున్నా దానిపై నిలబడి ప్రయా ణిస్తుండటం ఒళ్లు గగుర్పొడుస్తున్నది. బర్హ్ జిల్లా ఏక్‌దంగా పంచాయతీలో ఈ ఘటన చోటుచేసుకుంది. పిల్లలు చదువుతున్న ప్రభు త్వ ప్రాథమిక పాఠశాల నదికి అవతల ఒడ్డున ఉండటంతో వారు నదిని దాటుతు న్నారు. పిల్లలను అలా బల్లకట్టుపై నదిని దాటించడం ప్రమాదమని, కనీసం పెద్దలైనా వారితో ఉం డాలని విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పామని పాఠశాల ఇన్‌చార్జి టీచర్ ఆదర్శ్ అనికేత్ తెలి పారు. కానీ చాలామంది దినసరి కూలీలు కావ డంతో వారు తమ పిల్లల వెంట రావడం లేదన్నారు.

# బ్రిక్స్ వేదికగా అమెరికా ఆధిపత్యానికి గండి ?

- ఇరాన్ దిమ్మదిరిగే ప్లాన్ ..!



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13:** భారత్ వేదికగా రేపు, ఎల్లుండి బ్రిక్స్ దేశాల సదస్సు జరగబోతోంది. ఈ సదస్సుకు రష్యా, చైనాతోపాటు పలు అగ్రరాజ్యాధినేతలు హాజరు కాబోతున్నారు. వీరిలో దాదాపు 15 మందితో ప్రధాని మోడీ ప్రత్యేకంగా ద్వైపాక్షిక భేటీలు కూడా నిర్వహించబోతున్నారు. ఈ నేపథ్యంలో అమెరికాతో స్వదేశంలో ముఖాముఖీ యుద్ధం చేస్తున్న ఇరాన్ ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై అగ్రరాజ్యానికి షాక్ ఇచ్చేందుకు సిద్ధమైంది. బ్రిక్స్ దేశాల కూటమి ఏర్పాటు ఉద్దేశాన్ని ఇందులో సభ్యదేశాలకు గుర్తుచేస్తూ అమెరికాకు ఫస్ట్ షాక్ ఇచ్చింది. బ్రిక్స్ సమావేశంలో ఇతర దేశాధినేతలతో పాటు పాల్గొనబోతున్న ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్.. ఇవాళ డాలర్ వాడకాన్ని తగ్గించాలని వారికి పిలుపునిచ్చారు. అమెరికన్ డాలర్‌పై ఆధారపడకుండా దేశాలకు స్వేచ్ఛ కల్పించడానికే ఈ కూటమిని ఏర్పాటు చేశారని ఆయన గుర్తుచేశారు. న్యూఢిల్లీలో జరిగే 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు పెజెష్కియాన్ మధ్యాహ్నం 2 గంటలకు భారత్ కు వస్తున్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక సమావేశం కూడా నిర్వహించనున్నారు. బ్రిక్స్ సదస్సులో ఆయన డాలర్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని సభ్యదేశాల్ని పెజెష్కియాన్ కోరబోతున్నారు. డాలర్‌పై ఆధారపడటం నుండి దేశాలకు విముక్తి కల్పించడానికి, ఆధిపత్యం కోసం అమెరికా చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడానికి కొత్త బ్రిక్స్ బ్యాంకును ఏర్పాటు చేశారని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ తెలిపారు. కాబట్టి ఈ కూటమిలో సభ్య దేశాలు డాలర్ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. బ్రిక్స్ సదస్సులో పెజెష్కియాన్‌తో పాటు, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్-సిసి, మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం, యూఏఈ యువరాజు మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్, ఇథియోపియా ప్రధాన మంత్రి అబియ్ అహ్మద్, వియత్నాం ప్రధానమంత్రి లే మిన్ హంగ్ వంటి పలువురు ప్రపంచ నాయకులు హాజరు కానున్నారు.

# మరో షాకిచ్చిన జొమాటో క్యాష్..

- ఆన్ డెలివరీలపై రూ 5 అదనపు చార్జీలు




**న్యూఢిల్లీ :** ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో వినియోగదారులకు మరో షాక్ ఇచ్చింది. ఒక్కో క్యాష్ ఆన్ డెలివరీపై రూ.5 అదనపు చార్జీల వసూలు ప్రారంభించింది. జొమాటో బిల్ సమ్మరీలో ఈ చార్జీలు కనిపిస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ పేమెంట్లు చేసే వారికి ఈ ఛార్జీలు వర్తించవని సంస్థ చెబుతున్నది.లాభాలను పెంచుకోవడం, కస్టమర్లను డిజిటల్ పేమెంట్ల వైపు ప్రోత్సహించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు సంస్థ చెబుతున్నది. ఇటీవల ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.12.50 నుంచి రూ.14.90కి పెంచిన సంస్థ ఇప్పుడు మరో ఫీజును విధిస్తున్నది. ఫుడ్ డెలివరీ రంగంలో పోటీ తీవ్రం కావడంతో లాభాలను మెరుగుపరుచు కునేందుకే జొమాటో ఇలా చార్జీలను పెంచుతున్నట్టు సమాచారం.

# ప్రధాని మోదీ దౌత్య విజయం..

## 'దిల్లీ డిక్లరేషన్' కు బ్రిక్స్ దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం..




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13:** బ్రిక్స్ సమావేశంలో న్యూ దిల్లీ డిక్లరేషన్ 2026 కు బ్రిక్స్ కూటమిలోని సభ్య దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. బ్రిక్స్ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన భారత్ కు ఇది అతిపెద్ద దౌత్య విజయం అని చెప్పొచ్చు. భారత్ న్యూ దిల్లీ డిక్లరేషన్ కు కూటమిలోని ఏ దేశం కూడా అభ్యంతరం చెప్పకపోవడం విశేషం. ఇది ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. భౌగోళిక రాజకీయ అంశాలపై సభ్య దేశాల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ న్యూ దిల్లీ డిక్లరేషన్ కు ఏకాభిప్రాయం లభించడం భారత్ కు అతిపెద్ద దౌత్య విజయంగా నిలుస్తుందని అన్నారు. అంతర్జాతీయ విధానాలు, ఆర్థిక సహకారం, శాంతిభద్రతలపై సభ్య దేశాల ఉమ్మడి నిబద్ధతను ఈ నిర్ణయం చాటిచెబుతోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక రెండు రోజుల పాటు జరిగే ఈ 18వ బ్రిక్స్ సమావేశంలో భారత్, రష్యా, చైనా, బ్రెజిల్, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా సహా మొత్తం 21 దేశాలు పాల్గొన్నాయి. అయితే విబేధాలు పక్కన పెట్టి మరీ ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా దేశాలు న్యూ దిల్లీ డిక్లరేషన్ కు ఆమోదం తెలపడం కీలకంగా మారింది. న్యూ దిల్లీ డిక్లరేషన్ లోని కీలక విషయాలు చూస్తే.. ప్రపంచ వాణిజ్య సంస్థల నిబంధన లకు విరుద్ధంగా, వాణిజ్యాన్ని దెబ్బతీసే విధంగా ఏకపక్ష సుంకాలు పెరగడంపై బ్రిక్స్ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా యి. ఇలాంటి ఏకపక్ష చర్యలను బ్రిక్స్ దేశాలు ఖండించాయి. అలాగే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుద్ధాలు, ఘర్షణలను శాంతి యుతంగా, దౌత్య పరంగా మాత్రమే పరిష్కరించుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామని బ్రిక్స్ కూటమి స్పష్టం చేసింది. అలాగే ప్రపంచంలో నెలకున్న సమస్యలపై వివిధ దేశాలు చూసే దృక్కోణాన్ని తాము స్వాగతిస్తున్నట్లు తెలిపాయి. దాంతోపాటు అంతర్జాతీయ సమస్యలపై శాంతి యుత చర్చలు, భాగస్వామ్యాన్ని నొక్కి చెప్పాయి.అలాగే గతేడాది ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇది క్రిమినల్ చర్య అని ఎప్పటికీ క్షమించరానిదాని తెలిపాయి. ఈ ఘోర ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. మరెందరో గాయపడినట్లు వివరించాయి. ఇలాంటి ఉగ్రవాద చర్యలను అసలు ఉపేక్షించేది లేదని బ్రిక్స్ కూటమి దేశాలు స్పష్టం చేశాయి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఎదుర్కొనేందుకు తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించాయి. వీటితోపాటు మారుతున్న, వర్తమాన ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తక్షణ సంస్కరణలు చేపట్టాలని బ్రిక్స్ దేశాలు డిమాండ్ చేశాయి. భారత్ నేతృత్వంలో ఈ బ్రిక్స్ సదస్సు ' ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తీర్మానించాయి.

# చర్చకు భయపడి పారిపోయిన సర్కార్

- మండలి సాక్షిగా కాంగ్రెస్ దొల్లతనం బట్టబయలు
- 20 అంశాలను చర్చకు ప్రతిపాదిస్తే పట్టించుకోలే
- ప్రత్యక్ష ప్రసారాల్లో కూడా వివక్ష చూపించారు
- హామీలు మరచి బిల్లుల ఆమోదానికే పరిమితం
- శాసనమండలిలో ప్రజాస్వామ్యం ఖూనీపై మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి ధ్వజం




హైదరాబాద్, సెప్టెంబర్ 13: వెయ్యి రోజుల పాలనలో చెప్పుకొనేందుకు ఒక విజయమూ లేకనే పాలకపక్షం చర్చలకు భయపడి పారిపోయిందని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి కాంగ్రెస్ సరార్‌పై విరుచుకుపడ్డారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో కూడా చూడని విధంగా శాసనసభ, మండలి ఆవరణల్లో వందలాది పోలీసుల పహారాతో ప్రజాప్రతినిధులను తీవ్ర నిర్బంధంలోకి నెట్టారని నిప్పులుచెరిగారు. గులాబీ రంగు టీ-షర్ట్ వేసుకున్నందుకు తనను తొలిరోజే సభలో కి రానివ్వకుండా అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి.ఆరు రోజుల సమావేశాల్లో ఏ ఒక షార్ట్ డిసషన్ కూడా సరిగా జరుగలేదని, అందుకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని సిరికొండ డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేవలం బిల్లుల ఆమోదానికే ప్రాధాన్యమిచ్చి, 20 అంశాలపై ఇచ్చిన వాయిదా తీర్మానాలను తిరసరించిందని పేర్కొన్నారు. లైవ్ ప్రసారాల్లో తమకు కవరేజ్ ఇవ్వకుండా వివక్ష చూపారని ధ్వజమెత్తారు. తాము ఇచ్చిన ఆరు వాయిదా తీర్మానాలను తిరసరించడమే కా కుండా, క్యూర్ బిల్లును చదువుకొనే సమ యం ఇవ్వకుండా నాలుగున్నర గంటలు సాగదీసి బిల్లులను ఆమోదించుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిపై ఎమ్మెల్సీ సురభి వాణీదేవి నిప్పులు చెరిగారు. మండలి సమావేశాలను ప్రభుత్వం ఒక ప్రహసనంలా మార్చేసిందని, సభ్యుల ప్రాథమిక హకులను కాలరాసిందని విమర్శించారు. కేవలం 40మంది ప్రజాప్రతినిధుల చుట్టూ ఏకంగా 500మంది పోలీసులను మోహరించి అసెంబ్లీని ఒక పోలీస్ శిబిరంగా మార్చారని ఆమె దుయ్యబట్టారు. ప్రజాప్రతినిధులకు, అందునా మహిళా ప్రజాప్రతినిధులకు దకాల్సిన కనీస గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇకడ న్యాయం జరుగకపోవడంతో తాము దేశ రాజధాని ఢిల్లీ దాకా వెళ్లాల్సి రావడం రాష్ట్ర ప్రతిష్టకే తీరని అవమానమని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కంచెలు లేని పాలన, సస్పెన్షన్లు లేని సభ లు, ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం అంటూ ప్రగల్భాలు పలికిన రేవంత్ పాలనలో విజన్ లేదు, వజన్ కూడా లేదని ఎమ్మెల్సీ దేశపతి శ్రీ నివాస్ విమర్శించారు. కేసీఆర్ ఇంటిపైకే దాడి కి పిలుపునిచ్చే దుర్మార్గ సంస్కృతి మొదలుపెట్టారని, రేవంత్‌రెడ్డి పతనం ఖాయమైందని హెచ్చరించారు. కృష్ణా జలాల్లో రాష్ట్రానికి జరుగుతున్న తీవ్ర అన్యాయంపైనా, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపైనా మాట్లాడే ధైర్యం ప్రభుత్వానికి లేకపోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీ నాటి చీకటి రోజులను తలపిస్తున్నదని ఎమ్మెల్సీ ఎల్ రమణ విమర్శించారు. సమావేశాల తొలి రోజే అసెంబ్లీ వద్ద పోలీసులు ప్రవర్తించిన అమానుష తీరుపై ప్రజా వ్యతిరేకతకు దారితీసిందని మండిపడ్డారు. ఏకంగా ప్రజాప్రతినిధుల పైనే అక్రమంగా లైంగిక వేధింపుల కేసులు బనాయించడం తెలంగాణ రాజకీయ చరిత్రలోనే అత్యంత చీకటి అధ్యాయమని ధ్వజమెత్తారు. సభను సజావుగా నడిపే ఉద్దేశం మొదటినుంచీ ప్రభుత్వానికి లేదని, పోలీసులను ముందుపెట్టి విపక్షాలను అణచివేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని రమణ విమర్శించారు. ఏకపక్షంగా తమ ఇద్దరు సభ్యులను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు.

# ప్రభుత్వ దవాఖానల్లో రోబోటిక్ సర్జరీ సేవలు



- వైద్యారోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ

హైదరాబాద్, సెప్టెంబర్ 13: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దవాఖానల్లో అత్యాధునిక రోబోటిక్ సర్జరీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఆదివారం సనత్‌నగర్ టిమ్స్‌లో రాష్ట్రస్థాయి మల్టీస్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్ ప్రారంభించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మెడికల్ రోబోటిక్ ఎక్విప్‌మెంట్, మౌలిక వసతుల ను పరిశీలించారు. వైద్య రంగంలో రోబోటిక్ సర్జరీ సేవలపై చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ.. రాష్ట్రంలో ఆధునిక వైద్యసేవల విస్తరణకు ప్రభు త్వం ప్రాధాన్యమిస్తున్నట్టు తెలిపారు. వైద్యరంగంలో బ్రాండ్‌గా విస్తరించేందుకు టిమ్స్, కొత్తగా ఉస్మానియా దవాఖానలు నిర్మిస్తున్నామని, మెడికల్ కాలేజీలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. రోబోటిక్ సర్జరీ పితామహుడు డా.సుధీర్ శ్రీవాత్సవ సేవలను ఉపయోగించుకుం టున్నామని తెలిపారు. 'రాష్ట్రంలోని ఎంఎన్‌జే, టిమ్స్‌లు, ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలతోపాటు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోని జీజీహెచ్‌లలో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జరీ సేవలను విస్తరించేందుకు కృషిచేస్తున్నామని చెప్పారు.

# లోక్ అదాలత్‌లో 1,51,164 కేసులు పరిష్కారం

- సైబర్ నేరాల్లో 3,896 మంది బాధితులకు రూ.42.28 కోట్ల రీఫండ్ : సీఐడీ డీజీ చారుసిన్హా



హైదరాబాద్, సెప్టెంబర్ 13: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా ఈ నెల 3 నుంచి 12 వరకు రాష్ట్రంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో మొత్తం 1,51,164 కేసులు పరిష్కారమయ్యాయని సీఐడీ డీజీ చారుసిన్హా వెల్లడించారు. వీటిలో మోటర్ వాహన చట్టం కింద నమోదైన 62,969 కేసులు, 61,052 పెట్టీ కేసులు, 3,896 సైబర్ క్రైమ్ కేసులు, 1,404 డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కేసులు ఉన్నాయని తెలిపారు.మరో 21,843 కేసులు రాజీ అయ్యాయని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సైబర్ నేరాల బాధితులకు రూ.42.28 కోట్లు రీఫండ్ చేసేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు 73,204 మంది బాధితులకు రూ. 514.93 కోట్లు రీఫండ్ చేశామని వెల్లడించారు. ఇందులో ఈ ఏడాది 24,189 మంది బాధితులకు రూ.139.68 కోట్లు రీఫండ్ చేశామని వివరించారు.

# వక్ఫ్ భూముల పరిరక్షణకు ఉద్యమం

- ఇందిరా పార్క్ వద్ద జేపీసీ మహాధర్నాకు పార్టీల నేతలు, ప్రజాసంఘాలు, మతపెద్దలు, విద్యావేత్తల సంఘీభావం
- జామియా నిజామియా ఆస్తులు కాపాడాలని డిమాండ్



హైదరాబాద్, సెప్టెంబర్ 13: చారిత్రక, విద్యా, సామాజిక ప్రాధాన్యత కలిగిన జా మియా నిజామియా విద్యాసంస్థకు చెందిన రాయదుర్గం వక్ఫ్ భూములను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ 'జామియా నిజామియా-రాయదుర్గం వక్ఫ్ ప్రొటెక్షన్, వక్ఫ్ బచావ్ తహ్రీక్ జాయింట్ యాక్షన్ కమిటీ' ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్ వద్ద ధర్నా నిర్వహించారు. యా నిజామియాకే చెందాలి.రాయదుర్గం-పన్మక్త పరిధిలోని సర్వే నంబర్ 83/1లోని సుమారు 510.35 ఎకరాల జామియా నిజామియా వక్ఫ్ భూమి విషయంలో జరుగుతు న్న వివాదంపై జేఏసీ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ఇందులో ఇప్పటికే సుమారు 10.63 ఎకరాల భూ మిపై టీజీఐఐసీ వేలం ప్రక్రియ లోకి వెళ్లగా, దాని విలువ సుమారు రూ.2,889 కోట్లుగా అంచనా వేసినట్టు నేతలు గుర్తుచేశారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ.. 'ఈ వేలంతో వచ్చే ఆదాయం జామియా నిజామియాకే కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మిగిలిన 500 ఎకరాల భూమిపై ప్రభుత్వం సమగ్ర సర్వే చేసి హద్దు లు నిర్ణయించి ప్రహరీ నిర్మించాలి. జామియా నిజామియా ప్రతిపాదించిన 'సిల్ అండ్ హెల్త్ యూనివర్సిటీ' ఏర్పాటుకు ప్రభుత్వం పాలనాపరమైన, సాంకేతిక, ఆర్థిక సహకారం అందించాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వక్ఫ్ ఆస్తుల వివరాలను డిజిటలైజ్ చేసి ఆక్రమణల నివారణకు ప్రత్యేక రక్షణ కల్పించడంతోపాటు ఈ అంశంపై శాసనసభలో చర్చించి స్పష్టమైన హామీ ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు.

# 22 ఏ మేం తెచ్చింది కాదు

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



భూముల్ని నిషేధిత జాబితాలో చేరుస్తూ 22ఏ ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆ కాలమ్ 1999 నుంచే ఉందనీ, బీఆర్‌ఎస్ తెచ్చిన ధరణి చట్టం ద్వారా 22ఏ ను దుర్వినియోగం చేశారని చెప్పారు. తొమ్మిదున్నరేండ్లు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు న్యాయం చేయాలని ఆనాటి మంత్రి హరీశ్‌రావుకు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుడు విస్మరించి ఇప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం 22ఏను తీసుకొచ్చినట్టు ప్రజల్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. 22ఏ పై శాసనసభలో శనివారం స్వల్పకాలికచర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సుదీర్ఘంగా మాట్లాడారు. సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో తొలుత, ఆ తర్వాత రాష్ట్రమంతటా భూములపై ఫోరెన్సిక్ ఆడిట్‌ను చేయించామని తెలిపారు.అందులో వేలాది ఎకరాల భూమి 13 వేల ఖాతాలకు ట్రాన్స్‌ఫర్ అయిందని తేలిందన్నారు. దీనిపై చారుసిన్హా చైర్మెన్‌గా సిట్ వేశామని తెలిపారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్ల ఆదాయాన్ని కూడా కొల్లగొడితే.. రూ.కోటీ 89 లక్షలను తమ ప్రభుత్వం రికవరీ చేసిందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకులు హరీశ్‌రావు, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు చేసిన వ్యాఖ్యల వీడియో క్లిప్పింగ్స్‌ను స్పీకర్ అనుమతితో సభలో చూపించారు. తద్వారా 22-ఏ లో పెట్టి రిజిస్ట్రేషన్లు నిలిపిశారని చేసిన ప్రచారాన్ని తిప్పికొట్టారు. గతేడాదికి ఈ ఏడాదికి ఏప్రిల్ నుంచి ఆగష్టు వరకు 1,359 కోట్ల రూపాయల ఆదాయం పెరిగిందని చెబుతూ రిజిస్ట్రేషన్ల వివరాలను సభ ముందుంచారు. ధరణి వచ్చిన తరువాత తయారు చేసిన 22-ఏ జాబితానే హైకోర్ట్ ఆదేశాల మేరకు డిసెంబర్ 3, 2025న ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసే సమయంలో పొరపాటు జరిగిందని అంగీకరించారు. తప్పును గుర్తించి వెంటనే దాన్ని సరిదిద్దామని చెప్పారు. 22-ఏ సమస్యను తొమ్మిదన్నరేండ్లు అధికారంలో ఉన్నవాళ్ళు పరిష్కరించి ఉంటే ఈ రోజు ఈ సమస్య వచ్చి ఉండేది కాదన్నారు. 2023 డిసెంబర్ 7కు ముందు బీఆర్‌ఎస్ హయాంలో 22ఏ లో 96,61,026 ఎకరాలు, వ్యవసాయేతర భూములు 1,95,812 ఎకరాలు, ప్రయివేటు భూములు 3,95,852 ఎకరాలు...మొత్తంగా 1 కోటి 02 లక్షల 52 వేల 690 ఎకరాలు ఉన్నాయని తెలిపారు. అలాగే 2023 డిసెంబర్ 7 నుంచి ఆగస్టు 31వ తేదీ నాటికి ఇదే 22ఏలో ప్రభుత్వ భూములు 96,36,777 ఎకరాలు, వ్యవసాయయేతర భూములు 1,94,543 ఎకరాలు, ప్రయివేటు భూములు 3,73,930 ఎకరాలు...మొత్తంగా 1 కోటి 02 లక్షల 05 వేల 250 ఎకరాలు ఉన్నాయని వివరణ ఇచ్చారు. గతంలో కంటే 22ఏ లో చేర్చిన భూములు 47,440 ఎకరాలు తగ్గాయని చెప్పారు. గతంలో పట్టాల్యాండ్ క్లాసిఫికేషన్ (భూమి స్వరూపం తప్పుగా నమోదు చేయడం వల్ల) టీఎమ్15 మాడ్యూల్ ద్వారా తొలగించిన 23 వేల ఎకరాల భూమి, గతంలో ఇచ్చిన జీవోలు, మెమోలు రెగ్యులైజేషన్ ఉత్తర్వుల ప్రకారం తొలగించిన భూమిని కూడా కలిపితే 47,440 ఎకరాలు తగ్గిందని వివరించారు.

# కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చొద్దు

- బ్రిక్స్ సభ్యదేశాలకు ప్రధాని మోడీ హెచ్చరిక
- నిబంధనలను పాటించడం కాదు.. మనమే రూపొందించాలని సూచన
- స్టార్టప్ ఇన్నొవేషన్ ఫండ్ ఏర్పాటుకు ప్రతిపాదన




న్యూఢిల్లీ : కీలక ఖనిజాలను ఆయుధాలుగా మారిస్తే అభివృద్ధికి ఆటంకాలు ఎదురవుతాయని ప్రధాని నరేంద్ర మోడీ బ్రిక్స్ సభ్యదేశాలను హెచ్చరించారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనప్పటికీ వాటిని తట్టుకొని నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పారు. న్యూఢిల్లీలోని భారత మం డపంలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావే శంలో ఆయన ఆదివారం ప్రసంగిస్తూ 'సాంకేతిక తను, కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చడం మన పురోగతికి ఆటంకం కలిగిస్తుంది. అందుకే సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరిం చడంలో మేము అందరినీ కలుపుకొని వెళతాం' అని చెప్పారు. ప్రపం చంలో ఉద్రిక్తతలు నిరంతరం పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ అవి సాధారణ ప్రజల జీవితాలపై ప్రతికూ ల, విస్తృత ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. మహ మ్మారులు, వాతావరణ విపత్తులు, సరఫరాలకు అంతరా యాలు...ఇలా ఏ సంక్షోభం ఎదురైనా అది ఒకే ప్రాంతానికి పరిమితం కావడం లేదని ప్రధాని అన్నారు. 'అందువల్లనే కష్టాలను తట్టుకొని నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకో వడానికి ప్రాధాన్యత ఇ చ్చాము. సవాళ్లను సకాలంలో గుర్తించడం, వాటికి సిద్ధమవడం, తక్షణ చర్యలు తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. అంటు వ్యాధుల నివారణ కోసం బ్రిక్స్‌లో ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ఏర్పాటుపై అంగీకారం కుదిరింది. హెచ్చరికల డేటాకు సంబంధించిన మార్గదర్శకాలను సిద్ధం చేశాము. బ్రిక్స్ సహకార వ్యవస్థ మన సరఫరాలను మరింత విశ్వసనీయంగా మారు స్తుంది' అని ఆయన వివరించారు. ప్రపంచ సంక్షోభాల నివారణ కోసం నిర్ణయాలు తీసుకోవడంతో గ్లోబల్ సౌత్ దేశాలు వెనుక బడుతున్నాయని చెప్పారు. ఈ దేశాలు నిబంధనలను పాటిం చేవిగా ఉండకూడదని, వాటిని రూపొందించేవిగా ఎదగాలని ఆకాంక్షించారు. అభివృద్ధి కోసం కృషి చేసే సమయంలో పర్యా వరణానికి హాని కలిగించవద్దని మోడీ సూచించారు. మానవా భివృద్ధి, పర్యావరణం మధ్య సమతుల్యతను కాపాడుకోవాల్సిన అవసరముందని ప్రధాని నొక్కిచెప్పా రు. సుస్థిరతకు ఇదే పునాది అని,ఆ దిశగా భారత్ అనేక కార్యక్రమాల్లో పురోగతి సాధించిందని తెలిపారు. స్మార్ట్ గ్రిడ్లు, ఇంధన నిల్వకోసం బ్రిక్స్ డిజిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను స్థాపించామన్నారు. బ్రిక్స్‌కు అధ్యక్షత వహిం చి ఆవిష్కరణలు, సహకారం, సుస్థిరత,స్థితిస్థాపకత అనే నాలుగంశాలపై తమ ప్రయత్నాలను కేంద్రీకరించామని, సభ్యదేశాల సహకారం, మద్దతుతో ఉమ్మడి దృక్పథాన్ని అందరికీ ప్రయోజనకరమైన సహకారంగా మార్చగలగడం తనకు సంతోషాన్ని కలిగించిందని మోడీ చెప్పారు. ఆవిష్కరణల విభాగంలో బ్రిక్స్ ఇంక్యుబేటర్ వ్యవస్థ సభ్యదేశాల స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్లను అనుసంధానిస్తుందని మోడీ తెలిపారు. వినూత్నమైన, విస్తరించదగిన పరిష్కారాలను ప్రోత్సహించడానికి బ్రిక్స్ స్టార్టప్ ఇన్నొవేషన్ ఫండ్‌ను ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు. డిజిటల్ వ్యవసాయంపై రైతులకు బ్రిక్స్ నెట్‌వర్క్ నూతన అవకాశాలను సృష్టిస్తుందని, దీని ద్వారా ఏఐ, జియోస్పేషియల్ టెక్నాలజీ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లను రైతుల వాస్తవ అవసరాలకు అనుగుణంగా అనుసంధానించడం జరుగుతుందని మోడీ వివరించారు. స్నేహం, భాగస్వామ్యం, సహకారాన్ని పెంపొందించుకోవడానికి బ్రిక్స్ వేదికను భారత్ ఉపయోగించుకున్నదని ఆయన అన్నారు. బ్రిక్స్ సహకారం కేవలం ప్రభుత్వాలకే పరిమితం కాకూడదని అంటూ పారిశ్రామికవేత్తలు, రైతులు, పరిశోధకులు, మహిళలు, యువతతో పాటు సాధారణ పౌరులనూ భాగస్వాములను చేయా లని అభిప్రాయపడ్డారు. 'నైపుణ్యాలు, శ్రామికశక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని, సామాజిక భద్రతను, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించామని, చిన్న పారిశ్రామికవేత్తల కోసం బ్రిక్స్ ఎంఎస్ ఎంఈ సహకార పోర్టల్‌ను ప్రారంభించామని ప్రధాని తెలిపారు.


# గణేష్ ఉత్సవాల సమన్వయంపై దృష్టి

- ప్రత్యేక అధికారుల నియామకం
- నిర్వాహకులు కచ్చితంగా అనుమతులు తీసుకోవాల్సిందే
- అప్పుడే బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ సాధ్యం
- సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 13: గణేష్ ఉత్సవాల పర్యవేక్షణకు, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. మండపాలకు నిర్వాహకులు అనుమతులు తీసుకోవడం వల్ల రవాణా నియంత్రణ, బందోబస్తు వంటి విషయాల్లో పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు. అందుకోసం ప్రతి ఒక్క నిర్వహకుడూ మండపాలకు తప్పసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. శనివారం అసెంబ్లీ ఆవరణలోని శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేశ్, జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ, హైడ్రా కమిషనర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, అధికారులు, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామన్నారు. సమస్యలను తెలుసుకునేందుకు స్వయంగా ముఖ్యమంత్రిగా సమీక్షిస్తున్నట్టు తెలిపారు. మండపాలకు అతిథులను ఆహ్వానిస్తే నిర్వాహకులు ఆ వివరాలను స్థానిక కమిషనరేట్‌కు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఊహించని పరిణామాలు జరిగినప్పుడు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు ఆ సమాచారం ఉపయోగపడుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు తెలిపారు.మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని సూచించారు. ఎక్కడెక్కడ మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే సమాచారం అందిస్తే అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మలకు ఏర్పాటు చేసినట్లే గణేశ్ నిమజ్జనాలకు అనుగుణంగా నిర్మాణ సమయంలోనే జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చెరువుల వద్ద చుట్టూ క్రేన్లు ఏర్పాటుకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని, శాంతి భద్రతలకు విఘా తం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలని కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు.

# CINEMA

## ‘ఇరుముడి’ ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్..



మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన ‘ఇరుముడి’ సినిమా థియేటర్లలో తన విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంటూ బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నాలుగో వారంలోకి అడుగుపెట్టింది. ఈ నేపథ్యంలో సినిమాను ఓటీటీలో ఎప్పుడు చూడొచ్చన్న విషయంపై అధికారిక క్లారిటీ ఇచ్చారు. థియేటర్లలో సందడి చేసిన ‘ఇరుముడి’ డిజిటల్ ప్రీమియర్‌కు తేదీ ఖరారైంది. సెప్టెంబర్ 18, 2026 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. పలు భాషల్లో సినిమాను అందుబాటులోకి తీసుకురానున్నట్లు సమాచారం. నెట్‌ఫ్లిక్స్ యాప్‌లోనూ ఈ సినిమా విడుదలకు సంబంధించిన వివరాలు కనిపించడంతో ఓటీటీ రిలీజ్‌పై స్పష్టత వచ్చినట్లయింది. విడుదలైన తొలి రోజుల్లోనే ప్రేక్షకుల నుంచి పాజిటివ్ స్పందన సొంతం చేసుకున్న ‘ఇరుముడి’.. ఆ తర్వాత కూడా వసూళ్లలో తన జోరును కొనసాగించింది. ముఖ్యంగా సినిమాలోని భావోద్వేగ అంశాలు కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో సినిమాకు మంచి మౌత్ టాక్ లభించింది. రవితేజను ఇప్పటివరకు చూడని ఒక కొత్త కోణంలో చూపించేందుకు దర్శకుడు శివ నిర్వాణ చేసిన ప్రయత్నం కూడా సినిమాపై ఆసక్తిని పెంచిన అంశాల్లో ఒకటిగా నిలిచింది. యాక్షన్, కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలను కలిపి కథను నడిపించిన విధానం ప్రేక్షకులను మెప్పించినట్లు చిత్ర బృందం చెబుతోంది. థియేట్రికల్ రన్‌లో ‘ఇరుముడి’ ఇప్పటికే రూ.200 కోట్లకు పైగా ప్రపంచవ్యాప్తంగా వసూళ్లు సాధించింది. ఈ స్థాయి విజయాన్ని అందుకున్న తర్వాత సినిమా డిజిటల్ విడుదలకు సిద్ధమవుతుండటంతో ఓటీటీ ప్రేక్షకుల్లోనూ ఆసక్తి నెలకొంది. థియేటర్లలో సినిమా చూడలేకపోయిన వారు, అలాగే మరోసారి సినిమాను ఇంట్లోనే చూడాలని ఎదురుచూస్తున్న అభిమానులకు సెప్టెంబర్ 18 కీలకంగా మారనుంది. ముఖ్యంగా పలు భాషల్లో స్ట్రీమింగ్‌కు రావడం వల్ల థియేటర్లలో సినిమా చూడలేకపోయిన ఇతర ప్రాంతాల ప్రేక్షకులకు కూడా ఇది చేరువయ్యే అవకాశం ఉంది. ‘ఇరుముడి’కి దర్శకుడు శివ నిర్వాణ. కుటుంబ కథలు, భావోద్వేగాలను తనదైన శైలిలో తెరకెక్కించడంలో పేరున్న ఆయన.. ఈసారి రవితేజ ఇమేజ్‌కు తగ్గట్టుగా కమర్షియల్ అంశాలను కూడా కథలో మేళవించినట్లు తెలుస్తోంది. .


## ‘ది ప్యారడైజ్’పై నాగవంశీ ఫుల్ కాన్ఫిడెంట్..!




నేచురల్ స్టార్ నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం ‘ది ప్యారడైజ్’. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో కయాదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మోహన్ బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి.కాగా, ఈ చిత్ర నైజాం థియేట్రికల్ హక్కులు రికార్డు స్థాయి ధరకు అమ్ముడయ్యాయి. మైత్రి మూవీ మేకర్స్ ఈ హక్కులను ఫ్యాన్సీ రేటుకు దక్కించుకోగా, అందులో 50 శాతం వాటాను తమ వద్ద ఉంచుకుని.. మిగిలిన 50 శాతాన్ని నిర్మాత సుధాకర్ చెరుకూరి (25%), ప్రొడ్యూసర్ నాగవంశీ (25%)లకు పంచుకున్నారు. ‘దసరా’ ఫుల్ రన్ కలెక్షన్ల కంటే అత్యధిక ధరకు ఈ డీల్ కుదరడం విశేషం.ప్రస్తుతం చివరి దశ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను త్వరలోనే హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. మరోవైపు నాగవంశీ నిర్మాణంలో, వెంకీఅట్లూరిదర్శకత్వంలోనానితదుపరిచిత్రం ఉండబోతోందని సమాచారం.

## ‘డ్రాగన్’ ఇంటర్వెల్‌పై క్రేజీ న్యూస్ ?

యాక్షన్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ -- ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమా డ్రాగన్. ఈ సినిమా అప్ డేట్ కోసం ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఐతే, ఈ సినిమా ఇంటర్వెల్ సీక్వెన్స్ కోసం ఓ భారీ సెట్ ను వేస్తున్నారట. ఈ సెట్ లో రెండు వారాల పాటు యాక్షన్ సీక్వెన్స్ లను షూట్ చేస్తారట. ప్రముఖ స్టంట్ డైరెక్టర్ పీటర్ హెయిన్ నేతృత్వంలో ఎన్టీఆర్ పై ఈ ఫైట్స్ చిత్రీకరిస్తారట. వచ్చే నెల చివర్లో ఈ సెట్ లో షూట్ చేసే అవకాశం ఉంది.అన్నట్టు ఎన్టీఆర్ ఊహించని విధంగా గాయానికి లోనైన సంగతి తెలిసిందే. విజయవంతంగా ఎన్టీఆర్‌కి సర్జరీ కూడా జరిగింది. ప్రస్తుతం తారక్ రెస్ట్ తీసుకుంటు న్నారు. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి ఈ సినిమాని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. మొత్తానికి ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. అన్నట్టు ప్రశాంత్ నీల్ సినిమా అనగానే ఫుల్ బ్లాక్ అండ్ గ్రే షేడ్ ఫ్రేమ్ మాత్రమే ఎక్కువ కనిపిస్తోంది. కానీ, ఎన్టీఆర్ తో తీస్తున్న ఈ సినిమా ఫ్లాష్ బ్యాక్ మొత్తం ఫుల్ కలర్ ఫుల్ గా ఉంటుందట.



## సైమా 2026 అవార్డుల సందడి..

### ఉత్తమ నటుడిగా తేజ సజ్జా, క్రిటిక్స్ ఉత్తమ నటిగా ఐశ్వర్య రాజేశ్

సౌత్ ఇండస్ట్రీలో ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా) 2026 వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బెంగళూరులోని కోరమంగళ ఇండోర్ స్టేడియం వేదికగా రెండు రోజుల పాటు ఈ అవార్డుల వేడుక జరగనుంది. తొలిరోజు తెలుగు, కన్నడ చిత్ర పరిశ్రమలకు చెందిన పలువురు సినీ తారలు, నటీనటులు, సాంకేతిక నిపుణులు సందడి చేశారు. గత ఏడాది దక్షిణాది చిత్ర పరిశ్రమలో ప్రేక్షకులను ఆకట్టుకున్న సినిమాలు, అద్భుతమైన నటన కనబరిచిన నటీనటులు, తమ ప్రతిభతో సినిమాలకు మరింత బలాన్ని చేకూర్చిన సాంకేతిక నిపుణులకు ఈ వేడుకలో పురస్కారాలు అందజేశారు.తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించి ఈసారి తేజ సజ్జా కీలక పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు. ‘మిరాయ్’ చిత్రంలో తన నటనకు గాను ఆయన ఉత్తమ నటుడు అవార్డును అందుకున్నారు. విభిన్నమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న తేజ సజ్జాకు సైమా వేదికపై ఈ పురస్కారం దక్కడం అభిమానుల్లో ఆనందాన్ని నింపింది. ‘మిరాయ్’లో ఆయన కనబరిచిన నటనకు ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది. ‘సంక్రాంతికి వస్తున్నాం’ చిత్రంలో తన నటనతో ఆకట్టుకున్న ఐశ్వర్య రాజేశ్ కూడా సైమా అవార్డును అందుకున్నారు. ఈ చిత్రంలోని నటనకు గాను ఆమె ఉత్తమ నటి (క్రిటిక్స్) పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు.సంక్రాంతి సీజన్‌లో ప్రేక్షకులను అలరించిన ఈ సినిమాలో ఐశ్వర్య రాజేశ్ పాత్రకు మంచి స్పందన లభించింది. ఇప్పుడు అదే నటనకు సైమా వేదికపై గుర్తింపు రావడం విశేషంగా మారింది. ‘సంక్రాంతికి వస్తున్నాం’ చిత్రంతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన బుల్లిరాజు అలియాస్ భీమల రేవంత్కు కూడా సైమా పురస్కారం దక్కింది. ఈ చిత్రంలో తన కామెడీ




టైమింగ్‌తో ఆకట్టుకున్న ఆయన ఉత్తమ హాస్య నటుడు అవార్డును అందుకున్నారు. సినిమాలోని హాస్య సన్నివేశాల్లో బుల్లిరాజు పాత్ర ప్రత్యేకంగా నిలిచిన నేపథ్యంలో ఈ అవార్డు ఆయనకు మరో గుర్తింపుగా మారింది. సైమా 2026లో సంగీత విభాగంలోనూ తెలుగు సినిమా లకు అవార్డులు లభించాయి. ‘సంక్రాంతికి వస్తున్నాం’ చిత్రానికి గాను రమణ గోగుల ఉత్తమ నేపథ్య గాయకుడి అవార్డును అందుకున్నారు. అలాగే ‘కోర్టు’ చిత్రానికి గాను సమీరా భరద్వాజ్ ఉత్తమ నేపథ్య గాయనిగా అవార్డును సొంతం చేసుకున్నారు. దక్షిణాది సినిమా ప్రపంచానికి చెందిన ప్రతిభను ఒకే వేదికపైకి తీసుకొచ్చే సైమా వేడుకలు ప్రతి ఏడాది సినీ అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తుంటాయి.

## బాలయ్య--కొరటాల శివ సినిమా ఫస్ట్ షెడ్యూల్‌కు రంగం సిద్ధం..



### భారీ యాక్షన్ సీన్‌తోనే మొదలు!

నటసింహం నందమూరి బాలకృష్ణ, స్టార్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కబోతున్న సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటివరకు బాలయ్య చేయని తరహా కథ, సరికొత్త మేకోవర్‌లో ఆయన కనిపించబోతున్నారనే వార్తలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. ‘దేవర’ తర్వాత కొరటాల శివ తెరకెక్కిస్తున్న చిత్రం కావడంతో ఈ ప్రాజెక్టుపై ఇండస్ట్రీలోనూ ప్రత్యేకమైన ఆసక్తి కనిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. అక్టోబర్ రెండో వారం నుంచి ఫస్ట్ షెడ్యూల్‌ను ప్రారంభించేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్‌లో కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు సమాచారం.సినిమా తొలి షెడ్యూల్‌లోనే ప్రేక్షకులకు మాస్ ట్రీట్ ఇచ్చేలా భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయట. ఇందుకోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సెట్‌లో ప్రధానంగా బాలకృష్ణ పాల్గొనే సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు సమాచారం. బాలయ్యను సరికొత్త లుక్‌లో చూపించడంతో పాటు, ఆయన బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా ఈ యాక్షన్ ఎపిసోడ్‌ను కొరటాల శివ డిజైన్ చేస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం బాలకృష్ణ గాయం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. షూటింగ్‌కు కొంత విరామం ఇచ్చిన ఆయన.. పూర్తిగా కోలుకున్న తర్వాత తిరిగి చిత్రీకరణలో పాల్గొననున్నారు. అక్టోబర్ మొదటి వారం నుంచి బాలయ్య మళ్లీ షూటింగ్‌తో బిజీ కానున్నారని తెలుస్తోంది. ఆ తర్వాత కొద్దిరోజుల్లోనే ఫస్ట్ షెడ్యూల్‌ను ప్రారంభించి, ముందుగా ప్లాన్ చేసిన యాక్షన్ సన్నివేశాలను పూర్తి చేయాలని చిత్ర బృందం భావిస్తున్నట్లు సమాచారం. తొలి షెడ్యూల్‌ను సుమారు 15 రోజులకు పైగా కొనసాగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణకు సంబంధించిన కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ ఎపిసోడ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారట.షూటింగ్ ప్రారంభానికి ముందే సెట్ నిర్మాణం, యాక్షన్ కొరియోగ్రఫీ, ఇతర సాంకేతిక ఏర్పాట్లపై చిత్ర బృందం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం. ‘దేవర’ తర్వాత కొరటాల శివ చేస్తున్న సినిమా ఇదే కావడంతో కథ విషయంలో ఆయన మరింత జాగ్రత్త తీసుకుంటున్నట్లు సమాచారం.



## ‘ఆదర్శ కుటుంబం’ కోసం స్పెషల్ ప్రమోషన్స్ ?

విక్టరీ వెంకటేష్ -- త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ‘ఆదర్శ కుటుంబం’. ఈ చిత్రం అక్టోబర్ 2న రిలీజ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా పై కొన్ని ఆసక్తికరమైన ప్రమోషన్స్ ను ప్లాన్ చేశాడట త్రివిక్రమ్. ఈ క్రమంలోనే వెంకటేష్ తో పాటు పలు స్పెషల్ ఇంటర్వ్యూలను అలాగే కొన్ని ప్రత్యేక టూర్ లను కూడా ప్లాన్ చేశారట. త్రివిక్రమ్ కూడా ప్రత్యేకంగా ఈ సినిమా కోసం ఇంటర్వ్యూలు ఇస్తారట. మొత్తానికి ప్రమోషన్స్ లో ఈ మధ్య డైరెక్టర్లు ఎక్కువగా ఇన్ వాల్వ్ అవుతున్నారు.ఇక ఈ సినిమా ఇంటర్వెల్ లో వచ్చే నారా రోహిత్ ఎంట్రీ ఊహించని విధంగా ఉంటుందని తెలుస్తోంది. పైగా ఈ సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ప్రధానంగా ఉంటాయని తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో నివేదా పేతురాజ్, యువిన, రాజ్ ప్రజ్వల్, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో భారీగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ చిత్రంలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుంది.

